నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
బుధవారం | జనవరి 29, 2025 | www.navatelangana.com

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినికి సన్మానం

నవతెలంగాణ-జైపూర్

అండర్-17 జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన టేకుమట్ల గ్రామానికి చెందిన సంజనను గ్రామస్తులు మంగళవారం ఘనంగా సన్మానించారు. జైపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి చదువున్న సంజన ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయిలో పాల్గొని జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. విద్యార్థినికి కాంగ్రెస్ నాయకుల ద్వారా పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ రూ.15వేల విలువ గల క్రికెట్ కిట్ అందజేశారు. విద్యార్థిని క్రీడా స్ఫూర్తిని ప్రశంసిస్తూ ఎమ్మెల్యే వివేక్ అభినందనలు తెలిపారు. క్రీడా సామాగ్రి కోసం నాయకులు రూ.5వేలు అందించారు. క్రికెట్‌లో ప్రోత్సాహం అందిస్తున్న పీడీ గోపాల్‌ను ఘనంగా సన్మానించారు.



ఆదివాసుల స్థితిగతులపై సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల్లో రిపోర్టు

నవతెలంగాణ-ఆదిలాబాద్

సంగారెడ్డిలో జరుగుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల్లో ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధిగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పూసం సచిన్ పాల్గొని ఆదివాసులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలపై, ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై రిపోర్ట్ ప్రవేశ పెట్టారు.



రాజీ మార్గమే రాజ మార్గం : మారం అర్పితరెడ్డి



నవతెలంగాణ - కాసిపేట

రాజీ మార్గమే రాజ మార్గమని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి మారం అర్పితరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ముత్యంపల్లి రైతు వేదికలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సులో రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అర్పితరెడ్డి మాట్లాడుతూ భూమి కొనుగోలు చేసే క్రమంలో ఆ భూమి వంశపారపర్యంగా వచ్చిందా లేదా కొనుగోలు ద్వారా వచ్చిందా తెలుసుకొని కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు ద్వారా వచ్చిందైతే 1950 నుంచి ఎవరి ఆధీనంలో నుంచి కొనుగోలుకు వచ్చిందో తెలుసుకోవాలన్నారు. ప్రైవేటు భూమి కబ్జాలో ఉన్నట్లైతే 12 సంవత్సరాలు ప్రభుత్వ అనుమతితో ఆధీనంలోకి తీసుకోవచ్చన్నారు. ఒకవేళ ప్రభుత్వ భూమి 30 ఏళ్ల నుంచి అనుభవదారుడిగా కబ్జాలో ఉంటే ప్రభుత్వ అనుమతి ఉంటే ఆధీనంలోకి తీసుకోవచ్చన్నారు. ఏదైనా ఆపద వస్తే 108కు కాల్ చేసినట్లు ఏదైనా న్యాయ సమస్య వచ్చినప్పుడు 15100కు కాల్ చేసి ఉచిత న్యాయ సలహాను పొందవచ్చని పేర్కొన్నారు. ఒకవేళ సమస్య జఠిలమైనట్లైతే ప్రభుత్వమే వారి తరుపున న్యాయ సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ రోజుల్లో విడాకులు పెరిగిపోతున్నాయని, పిల్లలకు సమయాన్ని వెచ్చించి విలువలు, సంస్కారాన్ని నేర్పించాలని సూచించారు. రైతులు పంట వేసేటప్పుడు విత్తనాలను పరిశీలించి కొనగోలు చేయాలన్నారు. రైతులకు రైతు చట్టాలు, సాగు చట్టాలు, భూమి హక్కులు, విత్తన చట్టాలపై అవగాహన కల్పించారు. మార్చి 8న నిర్వహించే లోక్ అదాలత్ ద్వారా సమస్యలు పరిష్కరించాలని సూచించారు. అనంతరం కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు పలు న్యాయ అంశాలపై అవగాహన కల్పించారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ఉపాధ్యాయుల మార్గదర్శకంలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మెంబర్ ఆర్ఆర్ రాములు, సహాయ వ్యవసాయ సంచాలకులు రాజానరేందర్, మండల వ్యవసాయ అధికారి చల్ల ప్రభాకర్, పాఠశాల ప్రత్యేక అధికారి ఎస్.సరిత, ఏఈవోలు రమ్య, సంధ్యారాణి పాల్గొన్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాజ్యాంగాన్ని సవరించే కుట్రల్లో భాగమే దళితులు, దళిత మేధావులు, బహుజనులపై బీజేపీ నాయకులు దాడులతో పాటు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొప్పుల రమేష్ అన్నారు. యుద్ధనౌక గద్దర్‌పై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తు మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆయన చిత్రపటాన్ని దహనం చేశారు. బండి సంజయ్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గద్దర్‌కు పద్మశ్రీ అవార్డు ఇవ్వమని బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. గద్దర్‌కు పద్మశ్రీ ఇవ్వమని తాము అడిగామా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మంచి సేవలు అందించిన వారి పేర్లను ప్రభుత్వం ప్రతిపాదించిందన్నారు. అందులో గద్దర్ పేరు కూడా ఉందన్నారు. దళితులు, బహుజనులపై దాడి జరిగిన సమయంలో కాలికి కజ్జలు కట్టి ప్రజలను చైతన్యవంతులు చేశారన్నారు. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాడిన పాటలు ప్రజలను రాష్ట్రం సాధించేందుకు ఏకం చేసిందన్నారు. ఇవన్నీ వదిలి గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. పార్లమెంట్‌లో అమిత్ షా అంబేద్కర్‌ను కించ పరిచేలా మాట్లాడారని. ఇప్పుడు గద్దర్‌పై బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. ఇది మొత్తం రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రల్లో భాగమేనని తాము భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం నాయకులు మేకల మల్లన్న, సుధీర్, రాఘవేంద్ర, నరేందర్, రఘు, లక్ష్మణ్, సుభాష్, స్వామి, సంటి రవి పాల్గొన్నారు.

అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి



నవతెలంగాణ-జైపూర్

జిల్లా వ్యాప్తంగా విస్తరించి ఉన్న అడువులు, ప్లాంటేషన్లలో అగ్ని ప్రమాదాలు జరుగకుండా ముందస్తుగా నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి భగవాన్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు అగ్నిమాపక శాఖ ద్వానా అటవీ అధికారులకు సహాయ సహకారం అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మంగళవారం కుందారం రక్షిత అటవీ ప్రాంతం జైపూర్ వాచ్‌టవర్ వద్ద అటవీ, అగ్నిమాపక శాఖలు సంయుక్తంగా సమావేశమయ్యారు. మంచిర్యాల, చెన్నూర్ అటవీ డివిజన్, తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ అధికారులతో రక్షిత అటవీ ప్రాంతంలో సమావేశమైన అధికారులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. మంచిర్యాల, చెన్నూర్ అటవీ డివిజన్ అధికారి సర్వేశ్వర్ మాట్లాడుతూ వేసవి సమీపిస్తున్నందున అటవీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అడవుల సంరక్షణతో పాటు అగ్ని ప్రమాదాల నివారణకు అధికారులు, ఉద్యోగులు అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు నివారించడంతో పాటు రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో మంచిర్యాల రేంజ్ ఆఫీసర్ రత్నాకర్ రావు, శివకుమార్, సదానందం, అప్పల కొండ, అనిత, సుభాష్, టీజీ ఎఫ్‌డీసీ ప్లాంటేషన్ మేనేజర్ సురేష్ కుమార్, మంచిర్యాల ఫైర్ ఆఫీసర్ రమేష్ బాబు, వివిధ ఏరియాలకు చెందిన సెక్షన్ ఆఫీసర్లు, ఎఫ్‌బీఓలు పాల్గొన్నారు.

నాగోబాకు మెస్రం వంశీయుల మహా జలాభిషేకం..!

• హాజరైన జిల్లా ప్రముఖులు • మర్రి చెట్టు వద్ద నైవేద్యం • మర్రి చెట్టు నుంచి నాగోబా ఆలయంలోకి ప్రవేశం • కొత్త పుట్టల తయారీ

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన సమ్మక్క సారలమ్మ తరువాత రెండో అతిపెద్ద జాతరగా పిలువబడే నాగోబా జాతర మంగళవారం అర్ధరాత్రి నుండి ప్రారంభమైంది. మెస్రం వంశీయులు నాగోబా జలాభిషేకం కోసం తెచ్చిన గంగా జలాన్ని ఖటోడ(పూజారి) దేవ్‌రావ్, హన్మంతు, కోసేరావ్, ప్రధాన్‌జీలు తిరుపతి, దాదేరావ్ ఆధ్వర్యంలో నాగోబా గుడి వెనుక భాగంలో భద్రపరిచారు. అర్ధరాత్రి జలాభిషేకం చేశారు.

పూజకు కొత్త కుండల పంపిణీ..

నాగోబా ఆవరణలో పూజకు తెచ్చిన కొత్త కుండలను మెస్రం వంశీయులు 22కితాల(వర్గాలు) వారిగా వారి ఆచార సాంప్రదాయం ప్రకారం పాదాభివందనం చేసిన అనంతరం అందజేశారు. ఈ కుండల్లో మర్రి చెట్టు వద్ద ఉన్న కోనేరు నుంచి నీటిని తెచ్చుకున్నారు.

కొత్త పుట్ట తయారి

నాగోబా ఆవరణలో పాత పుట్టను తొలగించి కొత్త పుట్టను తయారు చేశారు. ఈ పుట్ట బురద తయారికి మెస్రం అల్లుళ్లకు పెద్ద పీఠ వేశారు.

భౌల తయారి...

నాగోబా ఆవరణలో నూతన పుట్ట చేసిన అనంతరం అదే బురదతో చిన్న చిన్న ఉండలను చేసి ఏడు వరుసలు పేర్చారు. సతీ దేవత వద్ద ఉంచి వారి ఆచార సాంప్రదాయ పూజలు చేశారు. ఈ సందర్భంగా వారి వాయిద్యాలను వాయిస్తూనే ఉంటారు.

నాగోబాకు మహాజలాభిషేకం

దినమంతా మెస్రం వంశీయులు వారి ఆచార సాంప్రదాయ కార్యక్రమాలు చేపట్టారు. మంగళవారం రాత్రి వారి వాయిద్యాలైన కాళీకోమ్, పెప్రే, తుడుం వాయిస్తూ కాగడాల మధ్య ఆలయంలోకి ప్రవేశించారు. ముందుగా నాగోబా ఆలయాన్ని కోనేరు నుంచి తెచ్చిన నీటితో శుద్ధి చేశారు. పవిత్ర గంగాజలంతో నాగోబాకు జలాభిషేకం చేస్తూ వారి వాయిద్యాలను వాయిస్తూనే ఉంటారు. నాగోబా సన్నిధిలో ఒక రాగి చెంబులో పాలు, నైవేద్యాన్ని ఉంచి పైన ఒక తెల్లటి వస్త్రంతో కప్పి ఉంచారు. ఈ వస్త్రం పైన కదిలే వరకు పూజ చేశారు. ఈ వస్త్రం కదిలితే నాగోబా చెంబులో ఉన్న పాలను తాగుతాడని వారి నమ్మకం. ఈ పూజకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా, ఎస్పీ గౌస్ అలం, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌తో పాటు ఆలయ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావ్, పీఠాధిపతి వెంకట్‌రావ్ ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

నాగోబాను దర్శించుకున్న జిల్లా జడ్జి

కేస్లాపూర్‌లో కొలువైన నాగోబాను జిల్లా జూనియర్ సివిల్ జడ్జి సౌజన్య దర్శించుకున్నారు. నాగోబాకు ప్రత్యేక పూజలు చేశారు. పోలీసులతో నాగోబా దేవాలయ చరిత్రపై తెలుసుకున్నారు. ఆమె వెంట ఉట్నూర్ సీఐ మొగిలి, ఎస్సై డి.సునీల్ ఉన్నారు.


కుండల్లలో నీళ్లు తెస్తున్న మెస్రం మహిళలు


వంటలు తయారీ చేస్తున్న మహిళలు


వాయిద్యాలతో ఆలయానికి చేరుకుంటున్న మెస్రం వంశీయులు


పూజలు చేస్తున్న న్యాయమూర్తి సౌజన్య

వంతెనలు పూర్తయ్యేదెప్పుడో..?

• ఫిల్లర్ల దశలోనే అనార్‌పల్లి వంతెన పనులు • పట్టించుకోని పాలకులు

ఏండ్లుగా వంతెనలు లేకపోవడంతో వాగుల్లోంచి వెళ్తూ వివిధ గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాప్రతిధులు నిధులు మంజూరైనట్లు చెబితే స్థానికులు సంతోషపడడం..ఆ తర్వాత కొన్ని రోజులకు నిధులు, పనుల జాడ లేక నిరుత్సాపడడం మామూలుగా మారింది. అనేక గ్రామాల ప్రజలకు అనుసంధానమైన వంతెనలు లేక ఇబ్బందులు తప్పడం లేదు. వంతెనల నిర్మాణాలకు నిధులు మంజూరైనా విడుదల కాక, అయిన చోట్ల పనులు పెండింగ్‌లో ఉండడం వర్షాకాలంలో గిరిజనులకు నరకాన్ని తలపిస్తోంది.



నవతెలంగాణ-కెరమెరి

మండల కేంద్రం నుంచి కరంజవాడ వెళ్లే మార్గంలో అనార్‌పల్లి గ్రామం వద్ద వంతెన నిర్మాణానికి 2016లో సుమారు రూ.2.70 కోట్లు మంజూరయ్యాయి. పనులు ప్రారంభించిన సదరు గుత్తేదారు నిధులు సరిపోవనే నెపంతో వంతెన పనులను ఫిల్లర్ల దశలోనే నిలిపివేశారు. అదే సమయంలో లక్మాపూర్ గ్రామ సమీపంలో సుమారు రూ.3కోట్లతో వంతెన పనులు ప్రారంభించారు. నాలుగు ఫిల్లర్లలో రెండు ఫిల్లర్ల నిర్మాణం పూర్తి కాగా, మరో రెండు ఫిల్లర్ల నిర్మాణం చివరి దశలో ఉంది. ఫిల్లర్లపై కొంత భాగం మేరకు వంతెనకు సంబంధించిన స్లాబ్ పూర్తి చేశారు. మరో సగభాగం స్లాబు పూర్తి చేయాల్సి ఉండగా నిర్లక్ష్యం కారణంగా ఏండ్లు గడుస్తున్నా వంతెన పనులు పూర్తి కావడం లేదు. వాగు అవతల వైపున ఉన్న గ్రామాల ప్రజలకు ఏటా ఇబ్బందులు తప్పడం లేదు. లక్మాపూర్ వంతెన నిర్మాణం పూర్తయినట్లయితే మహారాష్ట్ర సరిహద్దులోని కోట, శంకర్‌లోది, పరండోలి, ముఖద్దాంగూడ, మహారాజ్ గూడ, లెండిజాల గ్రామాలకు దూర భారం తగ్గుతుందని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. అనార్‌పల్లి వాగు అవతలి వైపున గల కరంజివాడ, పెద్ద కరంజివాడ, బోరిలాల్‌గూడ, జన్కపూర్, అంతాపూర్, ఇంద్రనగర్ గ్రామాల ప్రజలకు పెద్ద వాగు కష్టాలు తప్పడం లేదు.

ఖైరి ప్రజలు చుట్టూ తిరిగి రావాల్సిందే..

మండల కేంద్రానికి సుమారు 6కిమీ దూరంలోని ఖైరి, ఇంద్రనగర్, నాయాకపుగూడ గ్రామాల ప్రజలు రేషన్ బియ్యం కోసం సుమారు 10 కిమీ దూరంలోని ఝరి గ్రామానికి వెళ్లక తప్పడం లేదు. మార్గ మధ్యలో పెద్ద వాగు ఉండడంతో ఆయా గ్రామాల ప్రజలు సాంగ్వి, కెరమెరి మీదుగా కెరమెరి, ఝరి చుట్టూ తిరిగి వెళ్లాల్సిందే. ఉచితంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం డబ్బులు పెట్టి ప్రత్యేక వాహనాల ద్వారా తెచ్చుకోవాల్సిన దుస్థితి. దూరభారంతో పాటు రవాణా ఖర్చులు తప్పడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం ఖైరి వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోతున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన సేవాలాల్ కమిటీ సభ్యులు

మండలంలోని పలు సమస్యలను పరిష్కరించాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు రాథోడ్ రూప్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మీని మంగళవారం ఆమె నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కొన్ని సంవత్సరాలుగా అనార్‌పల్లి వంతెన పనులు పూర్తి కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. శంకర్‌లోది పుణ్యక్షేత్రం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. కొలాంగూడ గ్రామంలో చేతిపంపు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సేవాలాల్ సేన మండల అధ్యక్షులు రాథోడ్ రమేష్, రాథోడ్ అంబాజీ నాయక్, బాదావత్ వెంకటి పాల్గొన్నారు.



విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి

• ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలి • నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్



నవతెలంగాణ-నిర్మల్

విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొని పరీక్షలకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ఎస్సీ, బీసీ వసతి గృహాల పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రేరణ, శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పదవ తరగతి విద్యార్థులు భయం వీడి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలన్నారు. పరీక్షలకు రానున్న రెండు నెలలు కీలకమని, సమయం వృథా చేయకుండా కలలను నిజం చేసుకోవడానికి కృషి చేయాలని కోరారు. ఇప్పటికే సిలబస్ పూర్తయినందున ప్రత్యేక తరగతులకు వందశాతం విద్యార్థులు హాజరు కావాలన్నారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థుల సందేహాలను సంబంధిత ఉపాధ్యాయులు నివృత్తి చేయాలని సూచించారు. గత సంవత్సర 10వ తరగతి ప్రశ్నాపత్రాలను పరిశీలించి ప్రశ్నలకు జవాబులు రాయడం, చదవడం ప్రాక్టీస్ చేయాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అండగా ఉంటారని, చదువులో క్రమశిక్షణను పాటిస్తూ నిబద్ధతతో లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. ఆరోగ్యాన్ని, మానసిక శక్తిని కాపాడుకోవాలని, ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించి, జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలని సూచించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జిల్లా యంత్రాంగం ప్రోత్సాకాలను అందిస్తుందని తెలిపారు. అంతకుముందు విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల తీరును అధికారులు, ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డీఈఓ పి.రామారావు, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, రాజేశ్వర్‌గౌడ్, వార్డెన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మేదరిపేటలో వేడినీళ్ల బావి



నవతెలంగాణ-దండేపల్లి

అసలే చలికాలం చల్లని నీటితో స్నానం చేయాలంటే ఇబ్బందిగా ఉంటుంది. అయితే మండలంలోని మేదరిపేట్ గ్రామంలోని ఆవునూరి రవీందర్ ఇంటి వద్ద గల మంచి నీళ్ల బావిలో ఐదు రోజులుగా వేడి నీళ్లు వస్తున్నాయి. ఇరుగు పొరుగు వారు వచ్చి ఉదయం స్నానానికి బావిలోని వేడి నీళ్లు తోడుకొని పోతున్నారు. సుమారు ఐదు సంవత్సరాల క్రితం తవ్విన బావిలో ఐదు రోజుల క్రితం వరకు మామూలుగా చల్లని నీరే వచ్చేవి. కానీ ఐదు రోజుల నుండి వేడి నీళ్లు రావడంతో స్థానికులు ఆశ్చర్యంతో పాటు భయాందోళనకు గురవుతున్నారు. ఏదైన విద్యుత్ సరఫరా అయి నీరు వేడెక్కుతుందేమోనని ఇంటి యజమాని బావి మోటారుకు ఉన్న విద్యుత్ వైరును తొలగించాడు. అయినా కూడా వేడి నీరు అలానే వస్తోంది. సుమారు 50 డిగ్రీల ఉష్ణోగ్రతతో వేడి నీళ్లు వస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఏదేమైనా చలికాలం కావడంతో ఇరుగు పొరుగు వాళ్లకు బావిలోని వేడి నీరు స్నానాలకు ఉపయోగకరంగా ఉందని స్థానికులు చెబుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
ఆదిలాబాద్-నిర్మల్
బుధవారం | జనవరి 29, 2025 | www.navatelangana.com

డీపీఆర్వోను సన్మానించిన కళాకారులు

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్



నిర్మల్ డీపీఆర్వో విష్ణువర్ధన్‌ను తెలంగాణ సాంస్కృతిక శాఖ జిల్లా కళాకారులు సమాచారశాఖ కార్యాలయంలో సోమవారం శాలువాతో సన్మానించి, ఫోటోను బహుకరించారు. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ చేతుల మీదుగా ఆయన ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సన్మానించారు. ఇందులో నాగరాజు, జితేందర్, రఘునాథ్ పాల్గొన్నారు.

అక్రమ కలప పట్టివేత

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని మహావీర్ తండాలో అక్రమంగా నిల్వ ఉంచిన కలపను స్వాధీనం చేసుకున్నట్టు ఎఫ్ఆర్‌ఓ రామకృష్ణారావు తెలిపారు. మహావీర్ తండకు చెందిన జాదవ్ బలరాం ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 13 టేకు దుంగలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. కలప విలువ సుమారు రూ.9వేలు ఉంటుందన్నారు. ఈ దాడుల్లో డిప్యూటీ ఎఫ్ఆర్‌ఓ నజీర్‌ఖాన్, సంతోష్ కుమార్, ఎఫ్‌బీఓలు స్రవంతి, సుజాత ఉన్నారు.



మద్యానికి బానిసై బావిలో పడి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-తాంసి



మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం ఈదుల్ల సవర్గాం గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన మెరుపు శివాజీ(39) మద్యానికి బానిసయ్యాడు. సోమవారం అతిగా మద్యం తాగి రాత్రి సమయంలో ఇంటి పక్కన గల బావిలో పడ్డాడు. కుటుంబ సభ్యులు రాత్రి మృతుడు ఇంట్లో కనబడకపోవడంతో చుట్టుపక్కల వెతికారు. ఉదయం బావిలో చూడగా బావిలో విగత జీవిగా మృతి చెంది ఉన్నాడు. గ్రామస్తులతో పాటు కుటుంబ సభ్యులు గమనించి, తాంసి పోలీస్ స్టేషన్ సమాచారం అందించారు. ఎస్సై రాధిక సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బావిలో నుంచి బయటకు తీయించి పంచానామా చేసి, పోస్టుమార్టానికి రిమ్స్‌కు తరలించారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నిర్మల్

నిర్మల్ జిల్లా కేంద్రంలో అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ సుదర్శన్ చేతుల మీదుగా రాజ్యాంగ పరిరక్షణ వేదిక-2025 నూతన సంవత్సర క్యాలెండర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ సుదర్శన్ మాట్లాడారు. జీవితంలో క్యాలెండర్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్, నూనెల ఆచార్య, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో ఉచిత కంటి శిబిరం



నవతెలంగాణ-నిర్మల్

జాతీయ భద్రత మాసోత్సవాల సందర్భంగా నిర్మల్ ఆర్టీసీ డిపోలో మంగళవారం నిర్మల్ లయన్స్ క్లబ్, లక్ష్మి కావేరి కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం ఏర్పాటు చేశారు. డా.రామకృష్ణ డా.రవికుమార్‌రెడ్డి మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. మానవ శరీరంలో అన్ని అవయవాలకంటే కండ్లు చాలా ముఖ్యమన్నారు. ఆర్టీసీ డ్రైవర్‌లకు కండ్లు బాగుంటేనే ఎదురుగా వెళ్తున్న, వస్తున్న వాహనాలు స్పష్టంగా కనబడతాయని, దూరపు చూపు, దగ్గర చూపు బాగుండాలని, అవసరమైన కండ్లద్దాలు వాడాలని సూచించారు. సుమారు 81 మంది ఆర్టీసీ ఉద్యోగులకు ఉచిత కంటి పరీక్షలు చేశారు. కంటికి సంబంధించిన మందులు అందచేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్లు ఐ.రాజశేఖర్, నవీన్ కుమార్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ చంద్రమోహన్, సెక్రటరీ శ్రీనివాస్ యాదవ్, ట్రెజరర్ లక్ష్మి నారాయణగౌడ్, ప్రోగ్రామర్ శంకర్, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

అంబేద్కర్ నూతన విగ్రహ ఏర్పాటుకు కృషి

నవతెలంగాణ-నిర్మల్‌రూరల్



నిర్మల్ జిల్లాలోని మామడ మండలం దిమ్మదుర్తి గ్రామంలో దుండగుల చేతిలో ధ్వంసమైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ సందర్శించారు. విగ్రహం ధ్వంసమై సంవత్సర కాలం గడుస్తున్న అధికారులు, పార్టీ నాయకులు పట్టించుకోలేదని అన్నారు. ఇప్పటికైనా మండలంలోని జిల్లాలోని అంబేద్కర్ వాదులు నాయకులు, వివిధ బహుజన సంఘాల నాయకులు అందరూ కలిసి వచ్చే ఏప్రిల్ 14లోపు ధ్వంసమైన అంబేద్కర్ విగ్రహ స్థానంలో నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ కోరారు. ఈ కార్యక్రమంలో దిమ్మదుర్తి మాజీ సర్పంచ్ సంపెర్ల రత్నయ్య, మాల సంఘం మామడ అధ్యక్షులు దేవోల్ల మధు, ప్రధాన కార్యదర్శి కప్పకంటి సురేష్, బామని శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

ఆదివాసీ ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



నవతెలంగాణ-ఉట్నూర్

ఆదివాసీ ఉద్యమాలలో గుర్తింపు పొందిన ఉద్యమ నాయకుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌పై ఖానాపూర్‌కు చెందిన ఇర్ఫాన్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని, ఆయనపై కేసు నమోదు చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు పెందోర్ దాదిరావు అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖానాపూర్ నియోజకవర్గంలోనే 30 సంవత్సరాల ఆదివాసుల చరిత్ర ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చరిత్ర అని, ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజలు గెలిపించినటువంటి ఒక సామాన్య కుటుంబం నుంచి ఉద్యమం చేస్తూ, ప్రజల సమస్యలపై గత విద్యార్థి తుడుందెబ్బ దశ నుంచి పోరాటం చేస్తూ, బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం నిస్వార్థంగా ఎమ్మెల్యేగా కొనసాగుతు వస్తున్నాడన్నారు. మారుమూల ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమం చేపడుతున్న క్రమంలో కొందరు ముస్లిం వర్గానికి చెందిన వ్యక్తులు ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేసి ఎమ్మెల్యేపై దాడికి ప్రయత్నించిన ఇర్ఫాన్ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఆయనపై వెంటనే కేసు నమోదు చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బజిల్లా కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. సమావేశంలో కొట్నాక భారిక్‌రావు, పెందోర్ త్రిమూర్తి, పెందోర్ మధు, మెస్రం మోతీరాం, నాయకులు పాల్గొన్నారు.

రాయిసెంటర్ ఆధ్వర్యంలో..

సామాజిక మాధ్యమం ద్వారా ఖానాపూర్ నియోజవర్గం నుంచి విజయం సాధించిన ఆదివాసీ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇర్ఫాన్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా రాయి సెంటర్ అధ్యక్షులు మెస్రం దుర్గు పటేల్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే పరువుకు భంగం కలిగించడంతో పాటు మతకలహాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇర్ఫాన్ అనే వ్యక్తి ఎమ్మెల్యేపై విషప్రచారం చేస్తూ ముస్లిం సమాజాన్ని రెచ్చగొడుతున్నారని, మతకలహాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. ఆదివాసీ నాయకుడు ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం జీర్ణించుకోలేక అప్రతిష్టపాలు చేసే కుట్రలు చేస్తున్నారని అన్నారు. దీంతో ఆదివాసులకు ముస్లింలకు మధ్య ఘర్షణలు జరిగే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ పెద్దలు కొట్నాక్ దేవ్‌శావ్, హీరో కుమర జాకు, మడవి ఆనందరావు, కొట్నాక్ బారిక్ రావు, ఆత్రం ప్రేమ్‌దాస్ ఉన్నారు.

ద్విచక్రవాహనం, లారీ ఢీకొని యువకుడి మృతి

నవతెలంగాణ-తలమడుగు

ద్విచక్రవాహనం లారీ ఎదురెదురుగా వచ్చి ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం మండల కేంద్రంలోని ఖోడద్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మహారాష్ట్ర ఆర్ని తాలుకా బందారి గ్రామానికి చెందిన శంకర్ షిందే(28) ఇచ్చోడ మండల కేంద్రంలోని తన బంధువుల ఇంటివెళ్లి తిరిగి వస్తుండగా మండలంలోని ఖోడద్ గ్రామంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మూలమలుపు ఎదురెదురుగా వస్తున్న ఓ కంపెనీకి చెందిన లారీ నెంబర్ టీఎస్ 01 యూసీ 0912 వేగంగా వచ్చి ద్విచక్రవాహనం లారీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో ద్విచక్రవాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే గ్రామస్తులు స్పందించారు. 108 వాహనంలో జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధృవీకరించారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి తండ్రి లాలూరామ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హెడ్ కానిస్టేబుల్ గోపాల్ తెలిపారు.

సంఘటన స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ జీవన్‌రెడ్డి...

ఖోడద్ గ్రామంలో ఎదురెదురుగా వచ్చి లారీ ద్విచక్రవాహనం ఢీకొన్న సమాచారం అందుకున్న డీఎస్పీ జీవన్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మూలమలుపు ప్రమాదకరంగా ఉండటంతో వెంటనే ఆర్ అండ్ బి శాఖ అధికారులతో మాట్లాడి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా మూలమలుపు వద్ద రోడ్డుకు సమీపంలో అదే గ్రామానికి చెందిన ఒకరు రోడ్డుకు దగ్గరలో చెట్లు పొదలు, తడకలు నిర్మించి, ఉండటంతో మాజీ సర్పంచ్ ఆనంద్‌తో మాట్లాడి వెంటనే పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి వాటిని తొలగించాలని అన్నారు. డీఎస్పీ వెంట రూరల్ సీఐ ఫణిధర్, తలమడుగు ఎస్సై అంజమ్మ, తాంసి ఎస్సై రాధిక, మావల ఎస్సై విష్ణువర్ధన్, రూరల్ ఎస్సై ముజాహిద్, ట్రాఫిక్ పోలీసులు, గ్రామస్తులు వెంట ఉన్నారు.



పునరావాస గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించాలి

- కలెక్టర్ అభిలాష అభినవ్



నవతెలంగాణ-నిర్మల్

మండలంలోని కొత్త మద్దిపడగ గ్రామం పరిధిలోని పునరావాస గ్రామాలైన మైసంపేట్, రాంపూర్ గ్రామాల ప్రజలకు అన్ని రకాల మౌళిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పునరావాస గ్రామాల ప్రజలకు కల్పిస్తున్న వసతులపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పునరావాసం పొందిన ప్రజలకు కేటాయించిన వ్యవసాయ భూములను సాగుకు యోగ్యంగా మార్చాలని ఆదేశించారు. పనులకు సంబంధించిన సమాచారాన్ని శాఖల వారీగా సమీక్షించారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. గ్రామస్తులకు కల్పిస్తున్న అన్ని మౌళిక వసతులను అత్యంత నాణ్యవంతంగా చేపట్టాలన్నారు. గ్రామస్తుల పంట భూములకు సంబంధించి రెవెన్యూ పట్టాల కోసం ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. మిగిలిన పనులన్ని వెంటనే పూర్తిచేయాలని అన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్‌లు, జిల్లా అటవీశాఖ అధికారి నాగిని భాను, ఆర్డీఓ రత్నకళ్యాణి, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గిన్నిస్ రికార్డులో ఆదివాసీ సకల కళా బృందం

నవతెలంగాణ-ఇచ్చోడ

మండలంలోని దుబార్‌పేట్ గ్రామానికి చెందిన ఆదివాసీ సకల కళ సంక్షేమ సంఘానికి ప్రపంచ గిన్నిస్ రికార్డులో స్థానం లభించింది. ఈ సందర్భంగా ఆదివాసీ సకల కళ సంక్షేమ సంఘం డైరెక్టర్ కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన జయతి జయ మామ భారతం అనే కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం తరపున తమ బృందానికి అవకాశం రావడం అలాగే ప్రపంచ గిన్నిస్ రికార్డులో స్థానం దక్కడం తమ అదృష్టమని భావిస్తున్నామని పేర్కొన్నారు. దేశ నలుమూలల నుంచి అనేక ప్రాంతాల నుంచి కళాకారులు రావడం మాతో కలవడం మేమంతా కలిసి నృత్యం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

ఈ కీర్తిని తమకు దక్కించిన భారత సంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, సాంస్కృతిక శాఖ సెక్రటరీ అరునిష్ చావ్లా, సంగీత్ నాటక్ అకాడమీ డాక్టర్ సంధ్యారాణి, వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సంఘం ప్రధాన కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ నెల రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఢిల్లీలో మారుమూల ప్రాంతమైన ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం నుంచి వచ్చి నెల రోజుల పాటు ఉండటం విశేష పూర్వకంగా ఇక్కడ ప్రదర్శన చేయడం తమకు సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు గంగారాం, నాగేష్, భాస్కర్, లక్ష్మణ్, సంజీవ్, సందీప్, సాగర్, పరుశురాం, శ్రీకాంత్, ప్రకాష్, గోవింద్ రావ్, గంగారాం, విశ్వనాథ్ పాల్గొన్నారు.



నేడు రవాణాశాఖ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

36 జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం నిర్మల్ ఎన్టీఆర్ మినీ స్టేడియం నుంచి శివాజీ చౌక్ వరకు ఉదయం 9 గంటలకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు డీటీఓ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రత ట్రాఫిక్ రూల్స్‌పైన అవగాహన కొరకు ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఉపేందర్‌రెడ్డితో కలిసి ఎన్టీఆర్ స్టేడియాన్ని పరిశీలించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

పోలీసు సిబ్బందికి రక్త పరీక్షలు



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

నిర్మల్ ప్రభుత్వాస్పత్రిలో పోలీసు హెడ్ కానిస్టేబుల్‌గా ప్రమోషన్ నిమిత్తం ఆరు వారాల శిక్షణకు వెళుతున్న 40 మంది పోలీస్ కానిస్టేబుల్స్‌కు వివిధ రకాల రక్త పరీక్షలు, ఈసీజీ పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్లు బి.రవికుమార్, విశ్వనాథ్, నర్సింగ్ సూపరింటెండెంట్ వనజ, నర్సింగ్ ఆఫీసర్స్ హేమ, సుజాత, శేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పురుగులమందు తాగి మల్టీపర్పస్ వర్కర్ ఆత్మహత్య

నవతెలంగాణ-ఇచ్చోడ



పురుగులమందు తాగి గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని బోరిగామ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బోరిగామ గ్రామానికి చెందిన బొల్లి రాజు(40) గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ మంగళవారం పురుగులమందు తాగి ఆత్మహత్య పాల్పడ్డాడు. మృతుడు గ్రామ సంఘం నుంచి డబ్బులు అప్పు తీసుకొని ఆ డబ్బులను కట్టాల్సిన తేది రాగా డబ్బులు ఎలా తీర్చాలని మనస్థాపం చెంది గ్రామ సమీపంలోని పత్తి చేనులో మోనోసిల్ పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అతని భార్య బొల్లి వరుణ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తిరుపతి తెలిపారు.

ఆలయాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రాధాన్యతనిచ్చింది



నవతెలంగాణ-బేల

ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలతో పాటు గిరిజన ఆరాధ్య ఆలయాల నిర్మాణాలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం తొలి ప్రాధాన్యతనిచ్చిందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. మంగళవారం మండలంలోని సదల్‌పూర్ గ్రామంలో కొనసాగుతున్న భైరందేవ్, మహాదేవ్ జంగీ జాతర ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఆయన ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కళ్లెం ప్రమోద్‌రెడ్డి, మండల నాయకులు దేవన్న, జక్కుల మధుకర్, సతీష్ పవార్, పీఏసీఎస్ చైర్మెన్ బాలచందర్, జితేందర్, విపిన్, ఆలయ కమిటీ సభ్యులు పెందూర్ రాందాస్, మెస్రం వాసుదేవ్, కుశాల్‌రావు, సోనేరావ్ పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక ఉద్యోగానికి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఉట్నూర్

మండల కేంద్రంలోని ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకు పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ టి.ప్రతాప్‌సింగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గణితం(01) సబ్జెక్టులో ఖాళీ ఉందని, అభ్యర్థులు సంబంధిత పీజీలో 55శాతం, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50శాతం మార్కులున్నవారు అర్హులని తెలిపారు. నెట్, సెట్, పీహెచ్‌డీ కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందనీ, బోధనా అనుభవం ఉన్న అభ్యర్థులు సంబంధిత ధృవపత్రం సమర్పిస్తే వెయిటేజీ ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు తగిన ధృవపత్రాలతో ఫిబ్రవరి 01 తేదీలోగా కళాశాలలో దరఖాస్తులు అందజేయాలని, ఫిబ్రవరి 03న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్సెస్ ఆదిలాబాద్‌లో డేమో, ఇంటర్వ్యూలు నిర్వహించబడుతాయనీ ప్రిన్సిపాల్ తెలిపారు. పూర్తి వివరాలకు 7075999789, 9490452742 సంప్రదించాలని పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కుమురంభీం ఆసిఫాబాద్
బుధవారం | జనవరి 29, 2025 | www.navatelangana.com

సీపీఐ(ఎం) మహాసభల్లో ఆసిఫాబాద్ జిల్లా రిపోర్టు



నవతెలంగాణ-ఆసిఫాబాద్
సంగారెడ్డి జిల్లాలో నాలుగు రోజులుగా జరుగుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల్లో మంగళవారం జిల్లా రిపోర్ట్‌ను ప్రవేశపెట్టిన ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట శ్రీనివాస్.

ఎంపీడీఓకు సన్మానం

నవతెలంగాణ-వాంకిడి



మండల ఎంపీడీఓ ప్రశాంత్ ఇటీవల గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఎంపీడీఓగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకున్నారు. కాగా మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో కార్యదర్శులు ఆయనను శాలువాలతో సన్మానించారు. విధి నిర్వహణలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు ఆశించి ప్రశంస పత్రాలు అందుకోవాలని పంచాయతీ కార్యదర్శి రోషన్ తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

గుస్సాడీ నృత్యానికి మరో గౌరవం

- గణతంత్ర వేడుకల్లో గిన్నిస్ రికార్డ్ సొంతం
- జిల్లా కేంద్రంలో సంబరాలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్
ఆదివాసీ గిరిజనుల సాంప్రదాయ నృత్యమైన గుస్సాడీ గురువు కనకరాజుకు గతంలో పద్మశ్రీ అవార్డు దక్కగా తాజాగా మరో గౌరవాన్ని సొంతం చేసుకుంది. జిల్లాలోని తిర్యాణి మండలం దంతన్‌పల్లి భీమయ్యక్ పీవీటీజీ కొలాం గుస్సాడి బృందం గిన్నిస్ రికార్డు సొంతం చేసుకుంది. బృందం ప్రతినిధి గంగారం, లక్ష్మణ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఆదివాసీ గుస్సాడీల డోలు వాయిద్యాల శబ్దాలతో ర్యాలీ నిర్వహించి కుమురం భీం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకల నృత్యాలకు 5000 మంది కళాకారులను ఎంపిక చేసి అందులో 2800 మంది గిరిజన కళాకారులను ఎంపిక చేశారన్నారు. వీరికి నెలరోజుల పాటు నృత్యంలో శిక్షణ ఇచ్చి గణతంత్ర దినోత్సవం రోజు "జయతి జయమమ భారతం" అనే పాట మీద ఆదివాసి సంస్కృతి గుస్సాడీతో నృత్యం చేయగా గిన్నిస్ రికార్డు సొంతం చేసుకున్నట్లు తెలిపారు. దీనికి అన్ని విధాల సహకరించిన కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివాసీ గిరిజన నృత్యానికి మరోసారి గౌరవం దక్కడం పట్ల సమాజం హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన నాయకులు పెందూరి సుధాకర్, దంతన్‌పల్లి గ్రామస్తులు, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

అక్రమార్కులకు జీపీ నుండి నోటీసులు

నవతెలంగాణ-కౌటాల
మండల కేంద్రంలో రోడ్లకు ఇరువైపులా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి దుకాణాలు, బోర్డులు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. అలాంటి దుకాణాల వారికి 24 గంటల వ్యవధిలో తొలగించాలని గ్రామ పంచాయతీ నుండి నోటీసులు జారీ చేశారు. రోడ్డుకు ఇరువైపులా ఎత్తుగా పోసిన మట్టి డోజర్‌తో తొలగిస్తామని పేర్కొన్నారు. ప్రత్యేక అధికారితో పాటు కార్యదర్శి సాయి కృష్ణ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వీర్దండిలో ఆకిపెన్ జెండా పూజ



నవతెలంగాణ-కౌటాల
మండలంలోని వీర్దండి గ్రామంలో ఆకిపెన్ జెండా పూజను ఆదివాసులు ఘనంగా నిర్వహించారు. ప్రతి సవంత్సరం పుష్య మాసంలో జంగో లింగో దీక్ష దారులు ఆకిపెన్ జెండా పూజ నిర్వహిస్తారు. అదే మాదిరిగా ఈ సంవత్సరం కూడా నిర్వహించారు. నెల రోజుల పాటు జంగో లింగో దీక్షలో ఆదివాసులు నియమ నిష్టలతో పూజలు చేసి పుష్య మాసం చివరి రోజున మాల విరమణ చేస్తారు.

రేపు మినీ జాబ్ మేళా

నవతెలంగాణ-ఆసిఫాబాద్
జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లో గల తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ కేంద్రంలో ఈ నెల 30న ఉదయం 11 గంటలకు జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ సాయి ఆగ్రో టెక్నాలజీ జిల్లాలోని 15 మండలాల్లో పని చేయడానికి 25 మంది ఫీల్డ్ అధికారుల పోస్టులకు ఇంటర్ డిగ్రీ అర్హత కలిగి ఉండాలని, 19-38 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని తెలిపారు. ఇతర వివరాలకు 9440514962, 9502786438, 9160608476 నెంబర్‌లలో సంప్రదించాలన్నారు. ఆసక్తి, అర్హత గల జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కళాజాత బృందం ద్వారా అవగాహన



నవతెలంగాణ-కాగజ్‌నగర్
రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై మంగళవారం పోలీసు కళాజాత బృందం ద్వారా కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తూడూరు దత్తాత్రేయ ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాజాత బృందం సభ్యులు రామచంద్ర, రోహిత్, శ్రీనివాస్, చంద్రశేఖర్‌లు రోడ్డు భద్రతపై తమదైన శైలిలో పాటలు, మాటలతో అవగాహన కల్పించారు. ట్రాఫిక్, డ్రైవింగ్ నిబంధనల గురించి వివరించారు. అనంతరం ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మినరసింహం, అకడమిక్ కో ఆర్డినేటర్ దుర్గం జనార్దన్, ఎస్ఐ సురేష్ పాల్గొన్నారు.

అనుమతిలేని కట్టడాలపై కఠిన చర్యలు

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



నవతెలంగాణ-ఆసిఫాబాద్
జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో అనుమతి లేని కట్టడాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ ఆర్డీఓ లోకేశ్వర్‌రావుతో కలిసి అనుమతి లేని గృహ, వాణిజ్య నిర్మాణాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో సరైన అనుమతులు లేకుండా భవనాలు నిర్మించడంపై అందిన ఫిర్యాదుల వివరాలను సంబంధిత అధికారులు వారి రిజిస్టర్లలో వివరాలు నమోదు చేసుకొని, ఆ నిర్మాణాలపై తీసుకున్న చర్యల గురించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. బహుళ అంతస్తులు, వాణిజ్యపరమైన భవనాలు, అపార్ట్‌మెంట్ల యజమానులు నిర్మాణ పనులు ప్రారంభించడానికి ముందే అవసరమైన అనుమతులు పొంది ఉండాలని, సరైన అనుమతి పొందిన తరువాత మాత్రమే పనులు ప్రారంభించాలని, నిర్మాణ సమయంలో అన్ని ప్రభుత్వ నియమాలు, రక్షణ పరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. నోటీసులు జారీ చేసిన వాటికి సమాధానాలు ఇవ్వకుండా పనులు చేపట్టితే జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో సంబంధిత భవనాల యజమానులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతి లేని వెంచర్లు, లేఅవుట్ల విషయమై పూర్తి వివరాలతో నివేదిక రూపొందించాలని, అనుమతులకు అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి నిబంధనలకు లోబడి అనుమతులు జారీ చేయాలని తెలిపారు. లే అవుట్ల కమిటీ అధికారులు జిల్లా స్థాయిలో లేఅవుట్ల నిబంధనల అమలుపై పర్యవేక్షించాలని, తనిఖీలు నిర్వహించి నివేదిక అందించాలని తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని, తీసుకున్న చర్యలపై రోజువారిగా నివేదిక సమర్పించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, పట్టణ ప్రణాళిక అధికారి యశ్వంత్, రోడ్లు భవనాల అధికారి సురేష్, పంచాయితీ రాజ్ ఈఈ ప్రభాకర్, పోలీస్, అగ్నిమాపక శాఖ అధికారులు పాల్గొన్నారు.

రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారి రామచందర్ అధ్యక్షతన రహదారి భద్రత మహోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఏఎస్పీ ప్రభాకర్ రావుతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి భద్రత అనేది నిరంతర ప్రక్రియని అయితే ప్రమాదాల నివారణకు ప్రజల సహకారం అవసరమన్నారు. యువత వాహనాలను అత్యధిక వేగంతో రోడ్లపై నడపకూడదని సూచించారు. 18 సంవత్సరాలలోపు వారు వాహనాలు నడపకూడదన్నారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోకపోతే ఒక్కోసారి అది పెద్ద ప్రమాదాన్ని తీసుకువస్తుందని దీంతో కుటుంబాలు రోడ్డున పడాల్సి వస్తుందని తెలిపారు. వాహనాల వేగంపై నియంత్రణ ఉండాలని, నడిపేటప్పుడు కుటుంబ సభ్యులను గుర్తు తెచ్చుకోవడంతో పాటు వారి గురించి ఆలోచించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. విద్యార్థి దశ నుండి నిబంధనలు అలవాటు చేసుకుని వాటిని పాటిస్తే సమాజ అభివృద్ధి ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందన్నారు. అనంతరం విద్యార్థులతో రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిణి కళ్యాణి, డీసీఆర్బీ డీఎస్పీ కరుణాకర్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి రమాదేవి, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సజీవన్, సీఐ రవీందర్, కళాశాల ప్రిన్సిపాల్ రాందాస్, జిల్లా పరీక్షల సహాయ సంచాలకుడు ఉదయబాబు, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ మోహన్, రవాణ శాఖ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజన సంస్కృతిని భావితరాలకు అందించాలి

- ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు
- పుష్యమాసం ఆదివాసులకు అత్యంత పవిత్రమైనది



నవతెలంగాణ-కెరమెరి
ఆదివాసుల సంస్కృతిని కాపాడుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ అన్నారు. పుష్యమాసం ఆదివాసులకు అత్యంత పవిత్రమైనదని తెలిపారు. ఆదివాసులు ఎంతో నియమనిష్టలతో నెలరోజుల పాటు భక్తి శ్రద్ధలతో పెర్సాపెన్ దేవతలనులను పూజిస్తారన్నారు. మంగళవారం మండలంలోని పెద్ద కరంజీవాడ గ్రామంలో పుష్య మాస అమావాస్య సందర్భంగా ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలసి నాగోబా ఆలయంలో సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. ముందుగా గ్రామస్తులు వారికి సంప్రదాయ డోలు వాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ముచ్చటించారు. అనంతరం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు ఇతరుల కంటే భిన్నంగా ఉంటాయని, ప్రకృతినే దైవంగా భావించి పూజలు చేయడం తరతరాలుగా వస్తున్న ఆచారమని పేర్కొన్నారు. నేటి యువత సంస్కృతి సాంప్రదాయాలను మరిచి, కొత్త సంస్కృతిని అవలంబించడం సరైనది కాదన్నారు. ఆదివాసీ ప్రజలు తమ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సాంప్రదాయంలో భాగాంగా గ్రామస్తులకు నూతన వస్త్రాలను బహుకరించారు. కార్యక్రమంలో జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావు, మార్లవాయి సార్మెడి జుగ్నాక్ దేవురావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పంద్రం శేకు, గ్రామ పటేల్ కుమ్ర భీంరావు, పెద్దలు మెస్రం అంబాజీ పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి : ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే కోవ లక్ష్మి



నవతెలంగాణ-ఆసిఫాబాద్
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. మాజీ జడ్పీటీసీ, ఎంపీపీ అరిగేలా నాగేశ్వరరావు, మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఎంపీపీ కప్ క్రీడా పోటీలను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పిల్లలు క్రీడల్లో రాణించి ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఆటలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే కాకుండా శారీరక ధృఢత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థుల్లో క్రీడాశక్తిని పెంపొందించే ఉద్దేశ్యంతో సొంతగా క్రీడలు నిర్వహించడంతో అరిగెల బ్రదర్స్‌ను అభినందించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ నాగేశ్వరరావు మాట్లాడుతూ యువత జీవితంలో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. నిర్వాహకుడు మాజీ ఎంపీపీ మల్లికార్జున్ క్రీడలు శారీరక సామర్థ్యంతో పాటు మానసిక ధైర్యాన్ని పెంచుతాయని వివరించారు. విద్యార్థులు క్రీడల్లో స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంధం శ్రీనివాస్, జిల్లా పరీక్షల నిర్వహణ అధికారి ఉదయ్‌బాబు, ఎంఈఓ సుభాష్, గిరిజన క్రీడల అధికారి బండ మీనారెడ్డి, నాయకులు ప్రహ్లాద, శ్రీనివాస్, ప్రసాద్ గౌడ్, ముషీర్, బలరాం, మల్లేష్, పెంటయ్య, నిసార్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సుభాష్, హేమంత్, సదాశివ్, ఉషన్న, తుకారం, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యం



నవతెలంగాణ-ఆసిఫాబాద్
జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యమని విద్యుత్ శాఖ జిల్లా అధికారి శేషారావు తెలిపారు. వేసవి ప్రణాళికలో భాగంగా జిల్లా కేంద్రంలోని తారకరామానగర్‌లో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ బిగింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని వినియోగదారులకు అవసరమైన మేరకు నిరంతర విద్యుత్ అందించే ప్రయత్నం చేస్తున్నట్టు తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే తమ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలు ఎవరు కూడా ప్రయివేట్ ఎలక్ట్రాషిన్లతో పనులు చేయించోద్దన్నారు. ప్రమాదం జరిగితే ప్రాణం నష్టం జరిగే అవకాశాలుంటాయన్నారు. జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ జీవరత్నన్, ఏడీఈ ఫిరోజ్ ఖాన్, ఏఈ లక్ష్మీరాజం, ఫోర్ మెన్ రమేష్, లైన్ ఇన్స్‌పెక్టర్, లైన్ మెన్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఐటీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అటవీ అధికారి



నవతెలంగాణ-బెజ్జూర్
మండలంలో ఫారెస్ట్ కార్యాలయంలో సీఐటీయూ క్యాలెండర్‌ను ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ముస్సావీర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ముస్సావీర్ మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం నిరంతరం పనిచేస్తున్న సీఐటీయూ కార్మిక సంఘం మాత్రమేనని అన్నారు. నేటికీ అంగన్‌వాడీ, ఆశాలు, గ్రామ పంచాయితీ, భవన నిర్మాణ, రవాణ రంగ కార్మికులు, హమాలీ, మున్సిపల్, జిల్లాలోని అనేక రంగాల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సంఘాన్ని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వెలిశాల క్రిష్ణమాచారి, డిప్యూటీ రేంజ్ ఆఫీసరు శ్రావణ్, బీట్ ఆఫీసర్లు గోపాల్, వెంకటేశం, మురళీ, తిరుపతి, అనిల్, అవినాష్, సాగరిక, సత్యనారాయణ, సిబ్బంది సంతోష్ పాల్గొన్నారు.

ఎంపీపీ కప్ పోటీలపై ముదురుతున్న వివాదం


PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER
KUMURAMBHEEM ASIFABAD

నవతెలంగాణ-ఆసిఫాబాద్
జిల్లా కేంద్రంలోని బాలుర పాఠశాల మైదానంలో మంగళవారం నుండి మూడు రోజుల పాటు ఎంపీపీ కప్ పేరుతో నిర్వహించ తలపెట్టిన క్రీడ పోటీలు మంగళవారం ఎమ్మెల్యేతో పాటు నిర్వాహకులు మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీలు నాగేశ్వరరావు, మల్లికార్జున్ ప్రారంభించారు. ఇక్కడ వరకు బాగానే ఉన్న జిల్లా విద్యాధికారి యాదయ్య పోటీలకు సంబంధించి అధికారికంగా ఉత్తర్వులు విడుదల చేయడం జిల్లాలోని వివిధ పాఠశాలల పీడీలకు విధులను కేటాయించడంపై అధికార పార్టీ నాయకులతో పాటు పలు సంఘాల నాయకులు అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నారు. బ్రాహ్మణ సమాజ్ యూత్ అధ్యక్షుడు వైరగడే ప్రతాప్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన అధికారిక పోటీలు కాకున్న జిల్లా అధికారులు అధికారిక ఉత్తర్వులు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. పాఠశాలలు నడుస్తున్న సమయంలో ఇలాంటివి నిర్వహించడం ఏంటాని ప్రశ్నించారు. ఉత్తర్వులు ఇచ్చిన సదరు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వాహనాల తనిఖీ



నవతెలంగాణ-పెంచికల్‌పేట్
పెంచికల్ పేట్, దహెగాం ప్రధాన రహదారిపై ఎస్సై కొమురయ్య వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారుల పత్రాలను చూశారు. ప్రతి ఒక్కరూ వాహనదారులు హెల్మెట్‌ను ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. రోడ్డు నియమాలను పాటిస్తు సురక్షితంగా ఇండ్లకు చేరుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యువతకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ

నవతెలంగాణ-ఆసిఫాబాద్
జిల్లాలోని యువతకు టాస్క్ ఆధ్వర్యంలో 45 రోజుల పాటు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్టు టాస్క్ జిల్లా మేనేజర్ సాయికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసిన వారు దీనికి అర్హులను ఆసక్తిగల అభ్యర్థులు ఫిబ్రవరి 1 వరకు జిల్లా కేంద్రంలోని వైటీసీ సెంటర్(పాత కలెక్టరేట్) కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9502786438, 9603430181 నెంబర్లను సంప్రదించాలన్నారు.

గెజిటెడ్ హెచ్‌ఎంల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కాగజ్‌నగర్
తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం క్యాలెండర్, డైరీని మంగళవారం డీఆర్‌సీలో ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు అబ్దుల్ లతీఫ్‌లు వీటిని ఆవిష్కరించినంతరం మాట్లాడుతూ జిల్లాలో ప్రధానోపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అసోషియేట్ అధ్యక్షులు పర్శ చంద్రశేఖర్, సిర్పూరు ఎంఈఓ వేణుగోపాల్, ప్రధానోపాధ్యాయులు తాటి రవీందర్, ఎస్ వెంకట్రాజయ్య, తన్నీరు మురళి పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
బుధవారం | జనవరి 29, 2025 | www.navatelangana.com

బైక్ అదుపుతప్పి యువకుడు మృతి

నవతెలంగాణ-హాజీపూర్



బైక్ అదుపు తప్పి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని ఎల్లంపల్లి వద్ద చోటుచేసుకుంది. హాజీపూర్ ఎస్ఐ గోపతి సురేష్ తెలిపిన వివరాల ప్రకారం లక్షెట్టిపేట మండలం లక్ష్మీపూర్‌కు చెందిన కందుల నాగరాజు ఎన్టీపీసీలో ప్రయివేట్ విధులు నిర్వహిస్తూ స్థానిక ఎల్కపల్లి గ్రామంలో నివాసం ఉటున్నాడు. సోమవారం రాత్రి తన స్వగ్రామం లక్ష్మీపూర్‌కు బయలుదేరాడు. ఎల్లంపల్లి కట్ట చివరన గుడిపేట్ శివారులో మూల మలుపు వద్ద బైక్ అదుపుతప్పి కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తల్లి స్వరూప ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అనుచిత వ్యాఖ్యలపై మండి పాటు

నవతెలంగాణ-కాసిపేట



ఆదివాసీ ఉద్యమాలలో గుర్తింపు పొందిన ఉద్యమ నాయకుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌పై ముస్లీం వర్గానికి చెందిన ఇర్ఫన్ అనే వ్యక్తి వాట్సాప్ గ్రూప్‌లో సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నాయకులు మండి పడ్డారు. మంగళవారం దేవాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇర్ఫాన్ అనే వ్యక్తిపై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ రాష్ట్ర కోకన్వీనర్ ఆడె జంగు, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ కిషన్, తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మడావి ఆనంతరావు, జిల్లా ఉపాధ్యాక్షులు ఇత్రం జంగు, సోయం సూరు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

- ఆర్థిక సాయం అందించిన ఆత్రం సుగుణ



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు పూర్తిగా దగ్ధమైన గోల్కొండ పోచమల్లు కుటుంబాన్ని కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి ఆత్రం సుగుణ మంగళవారం పరామర్శించారు. కుటుంబానికి రూ.10 వేల అర్థిక సాయం, నిత్యవసర సరుకులు దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. మంత్రి సీతక్కతో మాట్లాడి వారికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం ద్వారా రూ.95000 తక్షణ సాయం అందించడానికి తహసీల్దార్ రాజ మనోహర్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం వారం రోజుల క్రితం బెహరన్ దేశంలో మృతి చెందిన కూకటికారి రమేష్ కుటుంబాన్ని పరామర్శించారు. తగిన సహకారం అందిస్తామని తెలిపారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్నిచ్చారు. అనంతరం ఏఎంసీ డైరెక్టర్‌గా నియమితులైన రేగుంట ప్రదీప్‌ను ఆత్రం సుగుణ, చిందం చంద్రయ్య శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుగులావత్ రవి, ఏఎంసీ డైరెక్టర్ ప్రదీప్, నాయకులు చిందాం చంద్రయ్య, జాడి వెంకటయ్య, కె శ్రీనివాస్, జాడి రాజన్న, కోవ శాంతయ్య, వెంకటస్వామి, నరసయ్య, అశోక్, కూకటికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేటి నుండి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

నవతెలంగాణ-నస్పూర్



జిల్లాలో ఈ నెల 29వ తేదీ నుంచి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను సంబంధిత అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో డీసీపీ ఎ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్‌తో కలిసి జిల్లా అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 29వ తేదీ నుండి ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ జూనియర్(10), సాంఘిక సంక్షేమ(4), వెనుకబడిన తరగతుల సంక్షేమ(2), మైనార్టీ సంక్షేమ(2), కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలు(3), ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలు(5), టీజీఆర్‌జేసీ(1), ప్రయివేట్ అన్ఎయిడెడ్(12) మొత్తం 39 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎంపీసీ, బీపీఐ విద్యార్థులు 3 వేల 850 మంది, ఒకేషనల్ వేయి 936 మంది పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణ కొరకు హైపవర్ కమిటీని నియమించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డ్ ఆధ్వర్యంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, బీఎస్ఎన్ఎల్ జేటీఓ కె రాజేష్, విద్యుత్ శాఖ అధికారి ఎన్ సాయికృష్ణ పాల్గొన్నారు.

రజకులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి



నవతెలంగాణ-నస్పూర్

అర్హులైన రజకులకు ఇందిరమ్మ పథకం కింద ఇండ్లను కేటాయించాలని జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని సింగపూర్‌లో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగెపు హనుమంతు గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని కోరారు. సింగపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో పునరావస స్థలంలో రజకులకు దోబిగాట్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. రజకులకు స్థానిక ప్రభుత్వ సంస్థలలో రజకులకు అవకాశం కల్పించాలని వత్తిచేసుకుంటున్న వత్తిదారులకు హెల్త్ కార్డులు అందించాలని కోరారు. రజకులకు సొసైటీల ద్వారా రుణాలు ఇచ్చి ఆదుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీ-జోన్ టౌన్ ప్రెసిడెంట్ నడిగోట తిరుపతి, మందమర్రి టౌన్ ప్రెసిడెంట్ గంగరాజుల రామచందర్, సింగపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కొండపర్తి రవి, వైస్ ప్రెసిడెంట్ పాయిరాల శంకర్, కార్యదర్శి ఇందూర్, సహాయ కార్యదర్శి ప్రశాంత్, సలహాదారులు కొండపర్తి బాపు, ఉపాధ్యక్షుడు పుల్లయ్య, రమేష్, సంజీవ్, కొత్తకొండ సంపత్, నస్పూర్ మండల అధ్యక్షుడు కొత్తకొండ రామస్వామి, శ్రీరాంపూర్ అధ్యక్షుడు ముత్తునూరి అంజయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

- వామపక్ష ప్రజాసంఘాల సమావేశం



నవతెలంగాణ-లక్షెట్టిపేట

పట్టణంలోని విశ్రాంతి భవనంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయాలని వామపక్ష సంఘాల సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు టి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణహిత తుమ్మిడి హెట్టి ప్రాజెక్టును వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం 2008లో శంకుస్థాపన చేసింది. దానికి బీఆర్ అంబేద్కర్ ప్రాజెక్టుగా నామకరణం చేసింది. ప్రాణహిత నుంచి ఎల్లంపల్లి వరకు 116 కిమీ. నాటి కాంగ్రెస్, కాలువ నిర్మాణానికి రూ.1700 కోట్లు ఖర్చు చేసింది. రూ.38 వేల కోట్లు అయ్యే మొత్తం ప్రాజెక్టుకు, ఆనాడే రూ.9 వేల కోట్లు ఖర్చు చేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నీ తానై, కుట్రతో, నీరు లేదనే కుంటి సాకుతో(కాళేశ్వరం) మేడిగడ్డకు మార్చి, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీలు నిర్మించారు. బడ్జెట్‌ను రూ. లక్ష యాభై వేల కోట్లకు పెంచి, కల్వకుంట్ల కుటుంబం, మెగా ఇంజనీరింగ్ కంపెనీ వేల కోట్లు దోచుకుందన్నారు. రాష్ట్రం అప్పు రూ.72 వేల కోట్ల నుండి ఏడు లక్షల కోట్లకు పెరిగిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి లాల్ కుమార్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దొండ ప్రభాకర్, జిల్లా నాయకులు రెడ్డిమల్ల ప్రకాశం, మండల కార్యదర్శి దేవవరం, మండల కార్యదర్శి రమణరెడ్డి, మండల కార్యదర్శి దేవన్న, మండల కార్యదర్శి, తెలంగాణ ప్రజాఫంట్ జిల్లా నాయకులు బండారి అనంద్, శంకర్, రమేష్, కిష్టయ్య పాల్గొన్నారు.

స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-తాండూర్

మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగేందర్ అన్నారు. మంగళవారం భవన నిర్మాణ కార్మికుల కుటుంబ సభ్యులకు ఉచిత కుట్టు మిషను ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహిళలు వంటటింటికే పరిమితం కాకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. కుటీర పరిశ్రమలు కుట్లు అల్లికల వంటి ఉపాధి మార్గాల మీద ఆసక్తిని పెంచుకొని స్వయం ఉపాధి పొందాలన్నారు. ఆదాయ మార్గాలను అన్వేషిస్తూ కుటుంబ వ్యవహారాలలో తమ వంతు బాధ్యతగా పాలుపంచుకోవాలని సూచించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కుటుంబ బాధ్యతల్లో యజమానికి ఆసరాగా నిలవాల్సిన బాధ్యత ప్రతి మహిళపై ఉందన్నారు. రాష్ట్ర కార్మిక గృహనిర్మాణ శాఖ ఆధ్వర్యంలో మహిళలందరికీ మూడు నెలల పాటు ఉచితంగా కుట్టు మిషన్ అందించడం జరిగిందన్నారు. వృత్తిలో ఉపాధి పొందే విధంగా కుట్టు మిషన్ ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి లేబర్ ఆఫీసర్ సుకన్య, ప్రోగ్రాం ఇన్‌చార్జి నీర్ల తిరుపతి, శిక్షకురాలు వసుంధర పాల్గొన్నారు.

ప్రభుత్వ బీమా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-తాండూర్

ప్రభుత్వం బీమా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఇందల్ తెలిపారు. మంగళవారం కొత్తపెల్లి గ్రామానికి చెందిన విష్ణుకు రూ.రెండు లక్షల పీఎం జేజేబీవై బీమా సొమ్మును అందజేశారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఖాతా కలిగిన కొత్తపల్లి గామానికి చెందిన పాలాజీ సువర్ణ పీఎస్‌జేవై స్కీములో ఇన్సూరెన్స్ చేశారని తెలిపారు. ఏప్రిల్ నెలలో అనారోగ్యం కారణంగా మరణించిందని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ నిబంధనలు ప్రకారం మరణించిన ఖాతాదారు కుమారుడు నామిని విష్ణుకు ఈ రాజు రూ.2, లక్షల చెక్కును అందచేశారు. ఖాతాదారులు ప్రభుత్వ భీమ పథకాలలో నామమాత్రం ప్రీమియం చెల్లించి సభ్యులుగా చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యారకు ఆఫీసర్ ఉదయకుమార్, ఆర్బీఐ టీసీఎల్ ఇన్నం అశోక్ సత్యనారాయణ పాల్గొన్నారు.

హోరాహోరీగా సాగుతున్న క్రికెట్ పోటీలు

- ఫస్టాఫ్‌లో విజయం సాధించిన సీఐఎస్ఎఫ్ జట్టు



నవతెలంగాణ-జైపూర్

ఎస్టీపీపీ క్రికెట్ లీగ్-2025 పోటీల్లో పాల్గొన్న జట్ల మధ్య పోటీ హోరా హోరీగా సాగుతోంది. మంగళవారం సెండాఫ్‌లో పీఈఎస్ పవర్ హిట్టర్స్ వర్సెస్ థండర్ స్ట్రైకర్స్ జట్ల మధ్య పోటీ ఉత్కంఠభరింగా సాగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ చేపట్టిన పీఈఎస్ పవర్ హిట్టర్స్ జట్టు నిర్ణీత ఓవర్లలో నాలుగు వికెట్లు నష్టపోయి 83 పరుగులు సాదించింది. తదుపరి బ్యాటింగ్ చేపట్టిన థండర్స్ స్ట్రైకర్స్ విజయం సాదించేందుకు చివరి బంతి వరకు పోరాడి పరాజయం పాలైంది. నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు నష్టపోయిన థండర్స్ స్ట్రైకర్స్ 82 పరుగులకు పరిమితమైంది. థండర్స్ స్ట్రైకర్స్ జట్టుపై విజయం సాధించిన పీఈఎస్ పవర్ హిట్టర్స్ జట్టులో ఆడిన క్రీడాకారుడు కౌశిక్ 3 ఓవర్లు బౌలింగ్ చేసి కీలకమైన 3 వికెట్లు తీశారు. 10 బంతుల్లో 22 పరుగులు సాధించి జట్టు విజయం సాధికండంలో కీలకంగా వ్యవహరించాడు. ఆల్ రౌండర్ కౌశిక్ మ్యాన్ ఆఫ్ దీ మ్యాచ్ అవార్డును ఏజీఎం సుధాకర్ (ఫైనాన్స్) చేతుల మీదుగా అందుకున్నాడు. ఫస్టాఫ్‌లో ఎస్టీపీపీ పైలట్స్ వర్సెస్ సీఐఎస్ఎఫ్ జట్లు పోటీపడగా మొదట బ్యాటింగ్ చేపట్టిన ఎస్టీపీపీ పైలట్స్ నిర్ణీత 11.2 ఓవర్లలో 61 పరుగులకు పరిమితమైంది. తదుపరి బ్యాటింగ్ చేపట్టిన సీఐఎస్ఎఫ్ జట్టు నిర్ణీత 9 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 64 పరుగులు సాధించి విజయాన్ని సొంతం చేసుకుంది. సీఐఎస్ఎఫ్ జట్టు క్రీడాకారుడు పలక్ష 3 ఓవర్లు బౌలింగ్ చేసి కీలకమైన రెండు వికెట్లు పడగొట్టి మ్యాన్ ఆఫ్ దీ మ్యాచ్ అవార్డును అందుకున్నట్లు క్రికెట్ లీగ్ చీఫ్ పంతులా నాయక్ తెలిపారు. కాగా మ్యాన్ ఆఫ్ దీ మ్యాచ్ అవార్డును ఏజీఎం మదన్‌మోహన్ చేతుల మీదుగా పలక్షకు అందజేసినట్లు తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు త్వరగా అందించాలని తెలంగాణ ఉద్యమకారుడు మేకల అక్షయ్ కుమార్ అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి, ప్రజాపాలనలో ప్రజలద్వారా దరఖాస్తులు స్వీకరించి ఏడాదికాలం పూర్తైందని అయినా నేటికీ వారు హామీఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇంకా కాలయాపన చేయకుండా స్థానిక సంస్థల, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌లు వచ్చేలోగా కొత్త రేషన్ కార్డుల మంజూరు, చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సహా అసెంబ్లీ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వేగంగా అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. ఇటీవల గ్రామ సభల్లో ప్రజల తిరుగుబాటును ఎదుర్కొన్న కాంగ్రెస్ నాయకులను త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడగొట్టి తగిన గుణపాఠం చెబుతారన్నారు. గ్రామసభల్లో చర్చజరుపకుండా కాంగ్రెస్ నాయకులతో ఏకపక్షంగా ఇందిరమ్మ కమిటీలను నియమించుకున్నారని, మండలానికి ఒకే గ్రామం ఎంపిక చేసి పథకాలు ప్రారంభించారని అలాకాకుండా అన్నిగ్రామాల్లో ప్రజాపాలనలో దరఖాస్తుచేసుకున్నవారిలో నిజమైన అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు త్వరగా అందించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

వేసవిలో పప్పు దినుసుల సాగు లాభదాయకం



నవతెలంగాణ-జన్నారం

వేసవిలో పప్పు దినుసుల సాగు రైతులకు లాభదాయకంగా ఉంటుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ బి.గోపి, డాక్టర్ రుక్మిణి దేవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పలు గ్రామాల రైతులకు వేసవిలో పంటల సాగుపై అవగాహన కల్పించారు. మార్కెట్‌లో పప్పు దినుసులకు మంచి డిమాండ్ ఉందని, దానికి అనుకూలంగా ఆ పంటలు సాగు చేయాలన్నారు. ఏఓ సంగీత, ఏఈఓలు త్రిసంధ్య, దివ్య పాల్గొన్నారు.

వడ్రంగులు పర్మిట్ కర్రతోనే ఉపకరణాలు తయారు చేయాలి

- ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ బి.ప్రవీణ్ నాయక్



నవతెలంగాణ-కాసిపేట

వడ్రంగులు పర్మిట్ కర్రతోనే ఉపకరణాలు తయారు చేసుకోవాలని ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బి ప్రవీణ్ నాయక్ స్పష్టం చేశారు. మంగళవారం మండలంలోని ముత్యంపల్లి సెక్షన్ కొండాపూర్ ముత్యంపల్లి, ధర్మారావుపేట సెక్షన్ పరిధిలోని వడ్రంగులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ రేంజర్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ స్థానికంగా ఉంటూ వడ్రంగి పని చేసే వారు పర్మిట్ కర్రతో పనులు చేసుకోవాలని, ఆకస్మిక తనిఖీలలో భాగంగా ఇండ్లను సోదా చేసినప్పుడు పర్మిట్ లేని కర్ర దొరికితే కర్ర కోసే యంత్రాన్ని జప్తు చేస్తామని, అలాగే చట్టపరమైన చర్యలు తీసుకొని, జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఈ మధ్య ధర్మారావుపేట సెక్షన్ పరిధిలో పర్మిట్ లేని కర్ర వాడిన వారిపై కేసు నమోదు చేసి కర్ర కోసే యంత్రాన్ని జప్తు చేశామని, జరిమానా కూడా విధించామన్నారు. పర్మిట్ కర్రను తీసుకొచ్చిన తర్వాత ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించి పనులు చేసుకోవాలని దాని ద్వారా ఉపాధి పొందాలని కోరారు. అనుమతి లేని కర్రను ఎవరైనా వాడితే అధికారులకు సమాచారం అందించేందుకు సహాయ పడాలని కోరారు అనంతరం వడ్రంగులు పర్మిట్ లేని కర్రను వాడబోమని అధికారులకు తెలియజేశారు. ఈ సమావేశంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు కుమారస్వామి, శ్రీధర్ పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-జన్నారం



మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయమని సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు తిమ్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ జాడి గంగాధర్ అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన పోచమల్లు కుటుంబానికి నిత్యవసర సరుకులు, వంట సామాగ్రి, చెద్దర్లు దుప్పట్లు, బట్టలు, అన్ని రకాల వస్తువులను అందించిన రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులను అభినందించారు.

ఉత్తమ అధికారికి సన్మానం

నవతెలంగాణ-నస్పూర్



గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా ఉత్తమ అధికారిగా ఎన్నికైన సింగరేణి సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌చే సన్మానించబడ్డ అధికారి కానుకుల పూర్ణచ్చందర్‌ను ఎస్ఆర్పీ గని అధికారులు మేనేజర్ కార్యాలయంలో మంగళవారం సన్మానించారు. పూర్ణచందర్ ఎస్ఆర్పీ గనిలో గత కొంత కాలంగా సీనియర్ అండర్ మేనేజర్‌గా విధులు నర్వహిస్తున్నారు. విధిలో నిబద్ధత, అంకిత భావంతో పనిచేస్తూ సంస్థ నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడంలో ప్రతిభ కనబర్చడం వంటి అంశాల ప్రాతిపదికన ప్రతి ఏటా ఉత్తమ అధికారులను సింగరేణి సంస్థ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సన్మానిచడం జరుగుతుంది. ఇందులో భాగంగా 2024 సంవత్సరానికి గాను శ్రీరాంపూర్ ఏరియా నుండి పూర్ణచందర్ ఉత్తమ అధికారిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గని మేనేజర్ వెంకట్రావ్, రక్షణాధికారి మహేందర్, సంక్షేమాధికారి ఎస్. సాధన్, పిట్ ఇంజనీర్ ప్రేమ్ సాగర్ అభినందించారు.

తెలంగాణ సిక్లిగర్ (సిక్కుల) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రంజిత్ సింగ్

నవతెలంగాణ-లక్షెట్టిపేట



తెలంగాణ సిక్లిగర్ (సిక్కుల) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా పట్టణానికి చెందిన రంజిత్ సింగ్ నియమితులయ్యారు.. మంగళవారం రోజున హైదరాబాద్ లోని కిసాన్ బాగ్ ఆశా సింగ్ బాగ్ గురుద్వారా సాహెబ్ (గుడి) వద్ద తెలంగాణ సిక్లిగర్ (సిక్కుల) నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ నూతన కమిటీ అధ్యక్షునిగా సర్దార్ ఆనంద్ సింగ్ కలని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా లక్షెట్టిపెటకు చెందిన సర్దార్ రంజీత్ సింగ్‌నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇట్టి కమిటీ సమావేశంలో తెలంగాణ 33 జిల్లాల నుంచి జిల్లా సమితి అధ్యక్షులు హాజరయ్యారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-రెబ్బెన



పేదవారికి వైద్య సౌకర్యం అందలని ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సాయం అందిస్తున్నామని ఎమ్మెల్యే కోవ లక్ష్మీ తెలిపారు. మంగళవారం రెబ్బెన గ్రామపంచాయతీలోని సింగల్ గూడకు చెందిన కొట్రంగి తులసి బాయికు సంబంధించి మంజూరైన రూ.18 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే అందించారు. కార్యక్రమంలో రెబ్బెన మాజీ సర్పంచ్ బొమ్మినేని అహల్యదేవి, మండల బీఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు అన్నపూర్ణ, అరుణ, మురళి, మాజీ ఉపసర్పంచ్ బొమ్మినేని శ్రీధర్, పీఎస్ రావు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలి

నవతెలంగాణ-నిర్మల్ రూరల్



పరిశుభ్రదతపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని హెల్త్ కౌన్సిలర్ డి. లావణ్య అన్నారు. సోన్ మండలం పాక్‌పట్ల ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ కిషోర్ స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌కేఎస్‌కే)లో భాగంగా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరిశుభ్రతపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని, దాని కారణంగా ఎన్నో వ్యాధులు దారి చేరవని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువతిని మోసం చేసిన కేసులో జైలు

నవతెలంగాణ-రెబ్బెన

యువతిని పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేసిన కేసులో నిందితునికి 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.50000 జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి ఎంవీ రమేష్ తీర్పు ఇచ్చినట్ట రెబ్బెన సీఐ బుద్దే స్వామి తెలిపారు. రెబ్బెన మండలంలోని ఖైరిగూడ గ్రామానికి చెందిన యువతీ తన భర్తతో విడాకులు తీసుకొని కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. ఆమె అన్న స్నేహితుడు జక్కుల శివకుమార్ పలుమార్లు ఆమె అన్న కోసం బాధితురాలు ఇంటికి వచ్చి ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి పలమార్లు లైంగికదాడి చేశాడు. విషయం తెలుసుకున్న బాధితురాలు కుటుంబ సభ్యులు శివకుమార్‌ను పెళ్లి చేసుకోమని అడగగా నిరాకరించడంతో బాధితురాలు ఫిర్యాదు మేరకు 2020లో కేసు నమోదు చేశారు. మంగళవారం కోర్టులో సాక్ష్యాలు ప్రవేశపెట్టి నిరూపించడంతో జిల్లా జడ్జి శిక్ష విధిస్తూ తీర్పు వెలవరించారు. నిందితుడికి శిక్ష పడేలా చేసిన సిబ్బందిని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అభినందించారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

నవతెలంగాణ-కెరమెరి

పేకాడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. ఎస్సై గుంపుల విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కెస్లాగూడ సమీపంలో మంగళవారం పేకాడుతున్నరన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. ఇక్కడ పేకాట ఆడుతున్న నాలుగు పేకాటరాయుళ్లను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.3110, మూడు ఫోన్లు, పేకాట ముక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నలుగురిపై కేసు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. ఇందులో పోలీసు సిబ్బంది ప్రేమ్ పాల్గొన్నారు.

జాబ్ మేళాకు స్పందన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పేటీఎంలో పని చేసేందుకు గాను ఉపాధి కల్పన కార్యాలయంలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు స్పందన వచ్చింది. మంగళవారం ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన అభ్యర్థులకు పేటీఎం ప్రతినిధులు ఉస్మాన్, కిరణ్ కుమార్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. చేసే పని గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉపాధి కల్పన గోవర్దన్ మాట్లాడుతూ ప్రయివేట్ రంగాల్లో వస్తున్న అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదవ తరగతి పాసైన ప్రతి ఒక్కరు ఎంప్లాయిమెంట్ కార్డులను తీసుకోవాలన్నారు. ప్రయివేట్ రంగాల్లో ఉపాధి కల్పించేందుకు తమ శాఖ తరపున కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పేటీఎంలో 50 ఖాళీల కోసం జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని, నిరుద్యోగులు కూడా అధిక సంఖ్యలో హాజరయ్యారని తెలిపారు.

విద్యుత్ తీగల కింద పంట మిగులును కాల్చొద్దు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పరిధిలోని 400 కేవీ విద్యుత్ తీగల కింద పంట మిగులను తగలబెట్టొద్దని పవర్ గ్రిడ్ సంస్థ రామగుండం ఇంజనీర్ డి.గౌతమ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ తీగల క్రింద మిగిలిన చెత్తను కాల్చివేసే క్రమంలో మంటలు చెలరేగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఆసిఫాబాద్ నుండి వెళ్లే రామగుండం-చంద్రపూర్, రాయగడ్-పుగలూరు విద్యుత్ తీగల పరిధిలోని ఆసిఫాబాద్, దహెగాం, కాగజ్‌నగర్, రెబ్బెన, సిర్పూర్, వాంకిడి మండలాల పరిధిలో గల గ్రామాల మీదుగా వెళ్తున్న విద్యుత్ తీగల క్రింద పంట సాగు చేసే రైతులు పంట మిగులును తీగల క్రింద మంటలు పెడితే విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. సమీపంలోని జంతువులు, మానవులకు హాని జరిగే ప్రమాదం ఉంటుందన్నారు. ఈ విషయాన్ని రైతులు గమనించి విద్యుత్ తీగల కింద మంటలు పెట్టొద్దని కోరారు.

ప్రయాగ్‌రాజ్ వెళ్లలేని వారికోసం గంగజలం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రయాగ్ రాజ్ మహాకుంభ మేళకు వెళ్లలేని వారి కోసం పవిత్ర గంగజలం అందించడం అభినందనీయమని ఎంపీ గోడం నగేష్ అన్నారు. మంగళవారం సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఎంపీకి గంగజలం అందించారు. ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి జలం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ 140 సంవత్సరాల తరువాత వచ్చిన మహా కుంభమేళలో భక్తులు అధిక సంఖ్యలో వెళ్తున్నారన్నారు. అక్కడి వెళ్లలేని వారి కోసం సనాతన హిందూ ఉత్సవ సమితి తరపున గంగజలం అందించడం అభినందనీయమన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలు చాటేల ప్రతి ఒక్కరు మహాకుంభమేళకెళ్లి పుణ్య స్నానాలు అచరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రమోద్‌కుమార్ ఖత్రి, రవీందర్, మదవ్, బీజేపీ నాయకులు రాజు ఉన్నారు.

గంజాల్ టోల్ ప్లాజా కార్మికుల ఆందోళనకు సంఘీభావం

నవతెలంగాణ-నిర్మల్ రూరల్

సోన్ మండలంలోని గంజాల్ టోల్ ప్లాజా కార్మికుల ఆందోళనకు మంగళవారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు సంఘీభావం తెలిపారు. జిల్లా సమన్వయకర్త కె. రాం కిషన్ రెడ్డి ఆందోళన శిబిరానికి చేరుకొని టోల్ ప్లాజా కార్మికులకు న్యాయం జరిగేంతవరకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో నాయకులు జీవన్ రెడ్డి, మహేష్ రెడ్డి, నయీమ్, జబేర్ ఖాన్, రిజ్వాన్ ఖాన్, నజీరుద్దీన్, ఫహీం ఉన్నారు.

యువత చేతిలోనే దేశ భవిష్యత్తు

- డీఆర్డీఓ చైర్మెన్ డా.సతీష్‌రెడ్డి



నవతెలంగాణ-మంచిర్యాల

యువత చేతిలోనే భారతదేశ భవిశ్యత్తు ఉందని, విద్యార్థి దశనుండి ఎదిగే వయసులోనే కొత్తకొత్త విషయాలు తెలుసుకోవాలని భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ(డీఆర్డీఓ) చైర్మన్ డా.సతీష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఉషోదయ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఇన్స్‌పైర్ ఇండియా 2025 డే స్పేస్ అండ్ డిఫెన్స్ ఎక్స్‌పో కార్యక్రమానికి కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, ఇస్రో సైంటిస్ట్ శివశంకర్, కలాం ఇన్స్‌స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సలెంట్స్ సంస్థ నిర్వహకులు నరేష్‌తో కలిసి హాజరయ్యారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంకేతిక, రక్షణ విభాగానికి సంబంధించిన నమూనాల పరికరాల సైన్స్ ఫేర్‌ను ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, అబ్దుల్ కలాం విగ్రహానికి పూల మాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఫెన్స్ ఏరో స్పేస్‌కు సంబంధించిన కార్యక్రమమని, రకరకాల పరికరాలను, మిసైల్స్‌లను డీఆర్డీఓ, ఇస్రోలు సాయంతో కలాం ఇన్స్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో తెలంగాణలో ఉన్న అన్ని జిల్లాల్లో ముఖ్యమైన ప్రాంతాలకు వెళ్లి విద్యార్థులకు ఈ పరికరాలను చూపించి వాటి ద్వార విద్యార్థులు కొత్త విషయాలు తెలుసుకోవాలని, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలనే ఉద్దేశ్యంతో వంద రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవడంతో పాటు దేశ రక్షణలో తమ వంతు బాధ్యత నిర్వర్తించేందుకు వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇస్రో, సాంకేతికత రంగంలో చెందుతున్న అభివృద్ధి, స్పేస్‌లో మారుతున్న పరిణామాలపై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ప్రదర్శన ఏర్పాటు చేయడం విద్యార్థుల అదృష్టమని, ఈ అవకాశాన్ని వినియోగించుకొని విజ్ఞానాన్ని పొందవచ్చని తెలిపారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ మంచిర్యాల విద్యార్థులకు ఇది సువర్ణ అవకాశామని మంచిర్యాలలో ఇంత పెద్ద కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో జిల్లా విద్య శాఖ అధికారి ఎస్.యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి మధు బాబు, ఉషోదయ పాఠశాల ప్రిన్సిపాల్ యార్లగడ్డ బాలాజీ పాల్గొన్నారు.

రిమ్స్ బ్లడ్ బ్యాంక్‌కు రాష్ట్రంలో మొదటి స్థానం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రక్త సేకరణలో ఆదిలాబాద్ రిమ్స్ బ్లడ్ బ్యాంక్ మొదటి స్థానంలో రావడం అభినందనీయమని డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ అన్నారు. మొదటి స్థానం పొందిన బ్లండ్ బ్యాంక్ సిబ్బందిని మంగళవారం ఆయన ఛాంబర్‌లో సత్కరించారు. అవార్డుతో పాటు ప్రశంస పత్రాన్ని అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రిమ్స్ డైరెర్ జైసింగ్ రాథోడ్ మాట్లాడుతూ దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో రిమ్స్ బ్లడ్ బ్యాంక్‌కు రక్త సేకరణ అయిందన్నారు. దీని కారణంగా రాష్ట్ర స్థాయిలో 53 బ్లడ్ బ్యాంకుల్లో ఆదిలాబాద్‌కు మొదటి స్థానం రావడం హర్షణీయమన్నారు. ఇదే స్ఫూర్తితో సిబ్బంది ముందుకు సాగుతూ జాతీయ స్థాయిలో కూడా అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. అవసరమైన వారికి రక్తం అందిస్తు సేవలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ సుధాకర్, ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్ ప్రశాంత్, నర్సింగ్ సూపరింటెండెంట్ రమదేవి, సినియర్ నర్సింగ్ ఆఫీసర్ సంధ్యరాణి, సునీల్ కుమార్, సతీష్ రెడ్డి, సులేమన్ ఉన్నారు.

ఇన్ఫెక్షన్ లేని ఆస్పత్రిగా తయారు చేయడమే లక్ష్యం

ఇన్ఫెక్షన్ లేని ఆస్పత్రిగా రిమ్స్‌ను తయారు చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ అన్నారు. మంగళవారం హెచ్ఐసీసీ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ట్రైనర్ సిమ్మి కుమారీ వ్యర్థాల వేరు గురించి నర్సింగ్ సిబ్బందికి ప్రాజెక్టర్ ద్వారా వివరించారు. ఏ రంగు డబ్బలో ఏ వ్యర్థాలు వేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ మాట్లాడుతూ రిమ్స్‌లో ఎలాంటి ఇన్ఫెక్షన్ వ్యాపించకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల కోయంబత్తూర్‌లో జరిగిన సమావేశంలో బయోవెస్ట్‌పై శిక్షణ ఇచ్చారని పేర్కొన్నారు. ఇందులో పాల్గొన్న తరువాత ఇక్కడి సిబ్బందికి కూడా బయోవెస్ట్‌పై అవగాహన కల్పించేలా ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఏ రంగు డబ్బాలో ఎలాంటి వెస్ట్ వేయాలో వారికి తెలిసిన కూడా మరోసారి అవగాహన శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యులు సందీప్ జాదవ్, పద్మవతి, నర్సింగ్ సిబ్బంది ఉన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

తమది ప్రజా శ్రేయస్సుకోరే ప్రజా ప్రభుత్వమని, అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలను చేరవేస్తామని తెలగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి, మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా వారి చిత్రపటాలకు మావల మండల కేంద్రంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజాపాలనలో నేటినుంచి నాలుగు సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్న సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారని తెలిపారు. అంతకు ముందు ట్రాక్టర్‌పై భారీ ర్యాలీగా వ్యవసాయ క్షేత్రానికి చేరుకొని సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో రైతులు ఎంబడి రమేష్, పి.గంగారెడ్డి, వెంకట్ రెడ్డి, రెండ్ల రాజన్న, అట్ల గోవర్ధన్ రెడ్డి, చిలుకూరి రమేష్ రెడ్డి, అల్లూరి శేఖర్ రెడ్డి, కుదురుపాక సురేష్ కుమార్, అల్లూరి ప్రకాష్ రెడ్డి, మరుసకొల్ల సుదర్శన్, మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, యువజన జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు పాల్గొన్నారు.

ఉచిత కంటి శిబిరం విజయవంతం



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ ఆస్పత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీసు సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి 32 మంది కంటి బాధితులు రాగా, ఇందులో 17 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వీరికి లయన్స్ క్లబ్, బెల్లంపల్లి సహకారంతో దశల వారీగా ఉచితంగా ఆపరేషన్లు చేయించనున్నట్లు సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ తెలిపారు. ప్రతి మంగళవారం నిర్వహించే ఈ ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆప్తాలమజిస్టలు వెంకటేష్ బియ్యాల, శ్రీనాథ్, క్యాంప్ ఇన్‌ఛార్జి గోపి పాల్గొన్నారు.

ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

అదేవిధంగా ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజాలైఫ్ కేర్ ఆస్పత్రిలో కూడా మంగళవారం ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి 48 మంది హాజరు కాగా, ఇందులో 36 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. వీరికి విడతల వారీగా ఆపరేషన్లు చేయించనున్నట్టు ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు. కంటి శుక్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారు ప్రతి మంగళవారం తమ ఆస్పత్రిలో నిర్వహించే ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలూ ముఖ్యం



ఆదిలాబాద్‌టౌన్ : విద్యార్థులకు చదువు ఎంతో ముఖ్యమో క్రీడాలు కూడా అంతే ముఖ్యమని అదనపు కలెక్టర్ శ్యామల దేవి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఇందిరాప్రియదర్శిని స్టేడియంలో ఎస్సీ వసతి గృహాల విద్యార్థులకు జిల్లా స్థాయి పోటీలను నిర్వహించారు. దీనికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామల దేవి మాట్లాడుతూ విద్యార్థులకు చదవుతో పాటు క్రీడల వైపు ప్రోత్సహించాలన్నారు. పోటీల్లో పాల్గొనడంతో ప్రతిభ బయటకు వస్తుందన్నారు. గెలుపోటములు ఆటల్లో భాగమని, దాన్ని క్రీడ స్ఫూర్తితో రాణించాలని సూచించారు. జిల్లాలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్సీ అభివృద్ధి అధికారిణి సునీత, డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, వసతి గృహాల అధికారులు, క్రీడకారులు పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్ల రెన్యువల్స్‌కు రూ.9.60 కోట్లు మంజూరు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూరు నియోజకవర్గంలోని గ్రామీణ బీటీ రోడ్ల రెన్యువల్స్‌కు గ్రామీణాభివృద్ధి శాఖ రూ. 9.60 కోట్లు మంజూరు చేసినట్లు సిర్పూరు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. కౌటాల నుండి తుమ్మిహేటి వరకు బీటీ రెన్యువల్‌కు రూ. 8.20 కోట్లు, దహెగాం మండలం ఇట్యాల నుండి భీమిని వరకు బీటీ రెన్యువల్‌కు రూ.1.40 కోట్ల ప్రతిపాదనలకు మంజూరు లభించిందని పేర్కొన్నారు. ఎంఆర్ఆర్-2025 కింద ఈ నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే ఈ పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అధ్వాన్నంగా మారిన ఈ రెండు రోడ్ల రెన్యువల్ పూర్తయ్యితే అటు కౌటాల, ఇటు దహెగాం, భీమిని మండలాల మధ్య రవాణా సౌకర్యం మెరుగవుతుందన్నారు. ఈ నిధులు మంజూరు చేసిన గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి సీతక్కకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

డైట్ కళాశాలలో అట్టహాసంగా ఫ్రెషర్స్ డే



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని డైట్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ వేడుకల్లోవిద్యార్థులు ఉత్సాహంగాపాల్గొన్నారు. సీనియర్‌లు జూనియర్‌లకు స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తు ఆలరించారు. సినిమా, జానపద పాటలపై నృత్యాలు చేస్తు హోరెత్తించారు. తోటి విద్యార్థులు కేరింతలు కోడుతూ వారిని మరింత ఉత్సహపరిచారు. కొత్త విద్యార్థులకు స్వాగతం పలుకుతూ సీనియర్లు చేసిన నృత్యాలు, ఇతర కార్యక్రమాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగోబా జాతరకు ఆహ్వానం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈనెల 30న ఆదిలాబాద్ జిల్లాలోని కేస్లాపూర్‌లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే నాగోబా జాతరకు ఎమ్మెల్యే కోవలక్ష్మిని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమెకు ఆహ్వాన పత్రిక అందజేశారు. గిరిజనుల సాంప్రదాయ జాతర అయిన నాగోబాలో భాగంగా 30న సాయంత్రం 6 గంటలకు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు తప్పనిసరిగా రావాలని కోరినట్లు వివరించారు.

విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమాలు పాటించాలి

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

విద్యార్థి దశ నుంచే రోడ్డు నియమాలను పాటించాలని ఎంవీఐ ప్రదీప్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పబ్లిక్ పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలములో 85శాతం మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. వీటి నివారణకు ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను పాటించాలన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. వాహనాల్లో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం.కిషోర్ కుమార్, ఏఎంవీఐ మోహన్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

మెడికల్ కార్డు అవకాశాన్ని వినియోగించుకోవాలి

నవతెలంగాణ-రెబ్బెన

సింగరేణిలో ఉద్యోగం చేసి ఉద్యోగ విరమణ పొంది ఇప్పటి వరకు మెడికల్ కార్డు (సీపీఆర్ఎం)కు దరఖాస్తు చేయనివారు, మెడికల్ కార్డు లేని వారికి సింగరేణి యాజమాన్యం మరొసారి ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ మల్రాజు శ్రీనివాసరావు కోరారు. ఈ అవకాశం మార్చి 31 వరకు ఉంటుందని, కార్డు లేని మాజీ సింగరేణి ఉద్యోగి, భార్య రూ.60 వేలు బ్యాంకులో డిడి చెల్లించి వారు పనిచేసిన గని లేదా డిపార్ట్‌మెంట్‌కెళ్లి సంబంధిత అవసరమైన కాగితాలు ఇస్తే వారికి అవకాశం అందుతుందని తెలిపారు. రూ.8 లక్షల వరకు ఈ కార్డుపై సింగరేణికి అనుబంధంగా ఉన్న సుమారు 100 హాస్పిటల్లలో వైద్య సౌకర్యం అందుతుందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

30న పేటీఎంలో జాబ్ మేళా

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువకులకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 30న ఉదయం 11 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో పేటీఎంలో జాబ్ మేళా, ప్లేస్మెంట్‌కు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ఇన్‌చార్జి జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి ఐ.గోవిందు ఒక ప్రకటనలో తెలిపారు. సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగానికి నిర్మల్-15, భైంసా-15, బాసర, ముథోల్-5, బోథ్, నేరడిగొండ-2, ఖానాపూర్-2, మామడ-1, నర్సాపూర్-2, లోకేశ్వరం-1, సారంగాపూర్-5, దిలావర్‌పూర్‌లో-2 పోస్టులు ఖాళీగా ఉన్నట్టు తెలిపారు. పదో తరగతి అంతకంటే ఎక్కువ చదివి 18 నుంచి 35 సంవత్సరాల వయసు వారు అర్హులని తెలిపారు. అర్హత, ఆసక్తి గల నిర్మల్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిరుద్యోగ యువత బయోడేటాతో పాటు విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్సులతో హాజరుకావాలని తెలిపారు. ఇతర సమాచారం కోసం 9441535253 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్‌గా ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా

నవతెలంగాణ-ఉట్నూర్

ఉట్నూర్ ఐటీడీఏ పీఓగా విధులు నిర్వహిస్తున్న ఖుష్బు గుప్తాకు ఆదిలాబాద్ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఐటీడీఏ పీఓ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నిరంతరం ప్రజల కోసం అందుబాటులో ఉంటూ సేవ చేస్తామన్నారు.

గద్దర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలి

నవతెలంగాణ-లక్సెట్టిపేట

ప్రజా గాయకుడు గద్దర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ మాటలు వెనక్కి తీసుకోవాలని అంబేద్కర్ సంఘం, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పీడిత వర్గాల పక్షాన నిలిచిన ప్రజా గాయకుడిని కించపరిచేలా వ్యకానించడం సరికాదన్నారు. బండి సంజయ్ బేషరతుగా క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మండల అధ్యక్షుడు రామ్ దాస్, బైరం రవి ప్రధాన కార్యదర్శి, జిల్లా నాయకులు శనిగారపు లింగన్న, చిప్పకూర్తి నారాయణ మాజీ అధ్యక్షులు దొంత నరసయ్య కౌన్సిలర్ చాతరాజు రాజన్న, మాలెం చిన్నాన్న, చుంచు రమేష్, పెండం సత్తయ్య, బీసీనాయకుడు హనుమండ్ల శంకర్, సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సిడాం వంశీయుల పెర్సాపేన్ మహాపూజ

నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని మత్తడి శంభుగూడ గ్రామంలో సిడాం వంశీయుల పెర్సాపేన్ మహాపూజను కటోడ సమక్షంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏట పుష్య మాసం అమావాస్య రోజున సిడాం వంశీయులు పెర్సాపేన్ పూజలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది. తెలంగాణ, మహారాష్ట్రతో పాటు ఇతర గ్రామాల నుంచి సిడాం వంశీయులు ఈ కార్యక్రమంలో పాల్గొని, పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా తుమ్‌ను దేవుని సన్నిధిలో చేర్చారు. ఈ పూజ కార్యక్రమంలో సిడాం జైతు (కటోడ), సిడాం భగవంత్‌రావు పెన్ పటేల్, సిడాం లచ్చు పటేల్, సిడాం లాల్ సాబ్ పటేల్, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిడాం జంగుదేవ్ పటేల్, సిడాం వరప్రసాద్ పటేల్, సిడాం వంశీ, దేవు, మనోహర్, జైతు, భీంరావు, ఆనంద్ పాల్గొన్నారు.

ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-తాంసి

ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని మంగళవారం పీఆర్టీయూ భీంపూర్ మండలాధ్యక్షులు గంపల ప్రభాకర్‌తో పాటు కార్యవర్గ సభ్యులతో కలిసి తహసీల్దార్ నలంద ప్రియకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2004లో ప్రవేశపెట్టిన సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. సీపీఎస్ విధానం అమలు వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులు చాలా నష్టపోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఓపీఎస్ విధానాన్ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఉష్కం తిరుపతి, ఉపాధ్యక్షులు రైతు శ్రీనివాస్, పీఆర్టీయూ సంఘం సభ్యులు మహేందర్, శ్రీకాంత్, శ్రీనివాస్, రజిత, రాజు, శుభం, గణేష్ పాల్గొన్నారు.

మంచి సేవలకు ప్రత్యేక గుర్తింపు

నవతెలంగాణ-నార్నూర్

మంచి సేవలు అందిస్తే ప్రత్యేక గుర్తింపు వస్తుందని తాడిహత్నూర్ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాథోడ్ బలిరామ్ నాయక్ అన్నారు. పాఠశాలలో ఆంగ్ల విషయం బోధించే కవన కోకిల బంకట్ లాల్‌కు 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వారి సేవను గుర్తించి, ఉట్నూర్ ఐటీడీఏలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి శాలువాతో సన్మానం చేశారు. సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆడే రామేశ్వర్, కుమ్ర తానాజీ, పవార్ బలిరాం, రాథోడ్ శ్రీనివాస్, పవార్ విజయ్, సతీష్, పీడీ రవీందర్, జాదవ్ సంజయ్, జాదవ్ పరశురాం, వార్డెన్ దీప్ సింగ్ ఉన్నారు.

మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఉట్నూర్

ఉట్నూర్ నుంచి కడెం వెళ్లే ప్రధాన రహదారిలో మంగళవారం బైక్‌పై వెళ్తున్న దంపతులు ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. అటువైపు వెళ్తున్న కాంగ్రెస్ ఉట్నూర్ మండలాధ్యక్షులు అబ్దుల్ ఖయ్యూం గాయపడ్డారు. దంపతులకు తన వాహనంలో కడెం ఆస్పత్రికి తరలించారు. ఇందులో నాయకులు తిరుపతి ఉన్నారు.

బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించాలి

- మంచిర్యాల డీఆర్‌డీఓ కిషన్

నవతెలంగాణ-తాండూర్



ఉపాధి హామీ ఉద్యోగులు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని మంచిర్యాల డీఆర్‌డీఓ కిషన్ సూచించారు. బెల్లంపల్లి మండలం ఉపాధి హామీ 15వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమంలో మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వం ఉపాధి హామీ ద్వారా గ్రామీణాభివృద్ధి ఉపాధి మార్గాలకు అధిక నిధులు కేటాయించిందని తెలిపారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పన మహిళా, మహిళా ఉపాధి, ఉద్యానవనాల పెంపకం, భూగర్భ జలాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. ఉపాధిహామీ ఉద్యోగులంతా బాధ్యతయుతంగా పనిచేయాలని సూచించారు. సామాజిక తనిఖీలో తనిఖీ బృందం వెల్లడించిన పలు అంశాలపై ఆయన స్పందించారు. ఆదివారం వేతన చెల్లింపులు చేయడంపై ఆయన తప్పు పట్టారు. అటవీ భూములను ఉపాధి పనులు చేపట్టేటప్పుడు అటవీ అధికారుల నుంచి ఎన్ఓసి తీసుకోవాలని ఎంపీడీఓ, ఏపీఓలకు సూచించారు. నిర్వహించిన పనుల కొలతల్లో తేడాలు కనిపిస్తే మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. అవెన్యూ ప్లాంటేషన్ నర్సరీ పనులకు బిల్లులు చెల్లించేటప్పుడు తగిన నియమాలు పాటించాలన్నారు. ఎండి పోయిన మొక్కలకు మెయింటెనెన్స్ చార్జీలు చెల్లించరాదన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపిస్తే ఇంజనీరింగ్ అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ఉపాధి కూలీ హక్కుదారులకు సకాలంలో వేతనాలు చెల్లిస్తూ నిజాయితీ విధులు నిర్వహించాలని తెలిపారు. తప్పుడు బిల్లుల చెల్లింపులకు గాను 17 పంచాయితీలకు రూ.14237 రికవరీ రాశారు. రూ.13వేల పెనాల్టీ విధించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహేందర్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ డేవిడ్ పాల్గొన్నారు.

సంస్థ కళాకారులను ప్రోత్సహిస్తుంది

- ఎస్టీపీపీ ఈడీ శ్రీనివాసులు



నవతెలంగాణ-జైపూర్

కళాకారులకు సహకారం అందించడంలో సింగరేణి యాజమాన్యం ఎల్లప్పుడు ముందుంటుందని జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ ఇన్‌చార్జి ఈడీ శ్రీనివాసులు అన్నారు. ఇటీవల కోలిండియాలో నిర్వహించిన ఇంటర్ కల్చర్ పోటీల్లో ప్రథమ బహుమతులు పొందిన రవీంద్ర కుమార్, శ్రీనిధిని మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ నెల 14, 15 తేదీల్లో కోలిండియ స్థాయి పోటీల్లో పాల్గొన్న రవీంద్ర కుమార్ వేణుగానం, శ్రీనిధి కర్ణాటక సంగీతంలో ప్రథమ బహుమతులు సాధించారు. ఈ సంధర్భంగా ఎస్టీపీపీ అధికారులతో కలిసి రవీంద్ర కుమార్‌తో పాటు ఆయన కుమార్తె శ్రీనిధిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ చీఫ్ ఆఫ్ ఓఅండ్ఎం జేఎన్ సింగ్, ఏఐటీయూసీ బాధ్యుడు జోగు పర్శయ్య, సీఎంఓఏఐ బ్రాంచ్ ప్రసిడెంట్ సుముద్రాల శ్రీనివాస్, ఏజీఎం ఫైనాన్స్ సుధాకర్, ఏజీఎం ఈఅండ్ఎం మదన్ మోహన్, డీజీఎం పర్సనల్ అజ్మీరా తుకారాం పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి

నవతెలంగాణ-జైపూర్



ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు చట్టాలపై విద్యార్థులకు అవగాహణ ఉండాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త సౌజన్య అన్నారు. కోటపల్లి మండల కేంద్రంలో గల ఆదర్శ జూనియర్ కళాశాల, గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలల్లో బేటీ బచావో-బేటీ పడావో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యార్థులకు అవగాహణ కల్పించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ బాలిక సంరక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన భేటీ బచావో-భేటీ పడావో కార్యక్రమం మొదలై 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంధర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థినులు చదువపై దృష్టి సారించచాలని, ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఎంచుకున్న లక్ష్యం వైపు అడుగులు వేయాలని తెలిపారు. బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలు తెలుసుకోవాలని, బాలికల సంరక్షణలో భాగంగా హెల్ప్‌లైన్ 1098 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సహయం కోసం ధైర్యంగా సంప్రదించవచ్చునని, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలకు బ్యాడ్ టచ్, గుడ్‌టచ్ గురించి వివరించాలని కోరారు. మహిళలకు ఏదైనా సమస్య ఎదురైనప్పుడు 181 మహిళ హెల్ప్‌లైన్ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో సాధికారరత కేంద్రం జండర్ స్పెషలిస్ట్ విజయ, సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఎంఎస్ కృషి ఫలితంగా సీపీఆర్ఎంఎస్ సర్క్యులర్ జారీ

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి ఉద్యోగుల కోసం కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్‌మెంట్ మెడికేర్ పథకం (సీపీఆర్ఎంఎస్) బీఎంఎస్ కృషి ఫలితంగానే పొడిగించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య తెలిపారు. మంగళవారం బీఎంఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సర్క్యులర్ ప్రకారం అర్హులైన మాజీ ఉద్యోగులు వినియోగించుకోగలరని కోరారు. సీపీఆర్ఎంఎస్-ఎన్ఎస్ సడలింపు కల్పించిన యాజమాన్యం చేరడానికి సిద్ధంగా ఉన్న మాజీ ఉద్యోగులు రూ.60వేలు చెల్లించాలని తెలిపారు. 10వ వేతన ఒప్పందం కాలంలో పదవీ విరమణ చేసి, రూ.40వేలు పూర్తి మొత్తాన్ని విరాళంగా ఇచ్చి, ఏ కారణం చేతనైనా పథకంలో చేరని ఉద్యోగులకు రూ. 60వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అలాగే అర్హత గల దివ్యంగా పిల్లలు రూ.20వేలు చెల్లించాలన్నారు. ఈ అవకాశాన్ని అడగలేనా ప్రతి ఒక్కరు సద్విని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిని కలిసిన ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-ముధోల్

హైదరాబాద్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ కలిశారు. ఈ సందర్భంగా హోంమంత్రితో ఎమ్మెల్యేలు సమావేశమై ముధోల్, ఆదిలాబాద్‌లో పార్టీ స్థితిగతులపై చర్చించారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి అయిన అంజిరెడ్డి గెలుపు కొరకు కృషి చేయాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ బాసర సరస్వతి ఆలయంలో జరగనున్న వసంత పంచమి ఉత్సవాలకు రావాలని మంత్రిని ఆహ్వానించారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు. అంతేకాకుండా అమ్మవారి ఆలయానికి ప్రసాదం స్కీంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధుల మంజూరుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. వీరి వెంట బిజెపి యువ నాయకులు పట్టేపురం సతీష్‌రెడ్డి ఉన్నారు.

పనుల పూర్తికి ఇదే స్ఫూర్తి కొనసాగించాలి

నవతెలంగాణ-జైపూర్

భీమారం మండల కేంద్రంలో పూర్తి స్థాయి క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు నాయకులు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని యువకులు కోరారు. మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని కొంత కాలంగా యువకులు పోరాడుతున్నారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు మంగళవారం క్రీడా మైదానం ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. దీనికి 5 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించారు. యువకుల ఆసక్తికి అనుగుణంగా నాయకులు భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువకులకు సరైన క్రీడా మైదానం లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రెండు మూడు సంవత్సరాలుగా క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని పోరాటం చేయాల్సి వచ్చిందని యువకులు తెలిపారు. క్రీడా మైదానం ఏర్పాటుకు కాంగ్రెస్ నాయకులు ముందుకు రావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

నిందుతుడిని అరెస్ట్ చేయాలి

నవతెలంగాణ-ఖానాపూర్

ఎమ్మెల్యేపై దుష్ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకునిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంగళవారం ముస్లిం మైనార్టీ నాయకులు ఖానాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రాహుల్ గైక్వాడ్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ఖానాపూర్ ఎమ్మెల్యేను కావాలనే కాల్ చేసి రెచ్చ గొట్టే మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ఇదే విషయంపై ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కొంతమంది మత పెద్దలతో మీరందరూ కలిసి మందలించాలని చెప్పారు. కాని దానిని వక్రీకరించి మాట్లాడుతున్నారని అన్నారు.

ముగిసిన ఖాందేవ్ జాతర

నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంలోని తొడసం వంశస్థుల ఆరాధ్య దైవం ఖాందేవ్ జాతర 15 రోజులు సాగింది. మంగళవారం జాతర ముగియడంతో ఆలయ కమిటీ సభ్యులు హుండి లెక్కింపు చేశారు. తైబజారుకు రూ.1లక్షా 41వేల 400, అదేవిధంగా ఆలయ హుండి ద్వారా రూ.80వేల 801 మొత్తం కలిపి రూ.2లక్షల 21వేల 801 ఆదాయం వచ్చినట్టు ఆలయ కమిటీ చైర్మెన్ తొడసం నాగోరావ్ తెలిపారు.